


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 7 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 322 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఐదేండ్లలో దేశంలో 701 దేశ ద్రోహం కేసులు..



## రూ. 29 కే కిలో బియ్యం..

### భారత్‌రైస్ పేరుతో కొత్త పథకానికి శ్రీకారం



పార్లమెంట్ ఎన్నికలకు ముందు కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది కేంద్ర సర్కార్. పేద, దిగువ, మధ్యతరగతి ప్రజలకు చేరువయ్యేలా ఈ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెడుతోంది. పేదలకు అండగా నిలిచేందుకు భారత్ రైస్ తీసుకొస్తోంది. మంగళవారం భారత్ రైస్ విక్రయాలకు కేంద్రం శ్రీకారం చుట్టింది.

## సిఎం రేవంత్‌తో పలువురు కంపెనీ ప్రతినిధుల భేటీ

### మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి

హైదరాబాద్,ఫిబ్రవరి6(ప్రజా సాక్షి

హైదరాబాద్ మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి.





## కృష్ణా ప్రాజెక్టుల కోసం మరో ఉద్యమం



నల్లగొండ నుంచే మలి పోరాటం

కేంద్రం చేతికి జుట్లు ఇచ్చిన కాంగ్రెస్

మా నీళ్లు మాకే అని పోరాడిన చరిత్ర మనది

13న నల్లగొండలో భారీ బహిరంగ సభ

గతంలో మేము కేంద్రం ఒత్తిడికి తలొగ్గలే

పోరాటాలు మాకు కొత్త కాదని హెచ్చరిక

కృష్ణాపరివాహక ప్రాంతాల ప్రతినిధులతో కెసిఆర్ సమావేశం

తెలంగాణ ప్రయోజనాలు కాపాడుకునేలా కృష్ణా ప్రాజెక్టుల కోసం పోరాటం చేసేందుకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖర్ రావు సిద్ధమయ్యారు. తెలంగాణ రైతాంగ ప్రయోజనాలకు నష్టం వాటిల్లేలా.. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబికి అప్పగిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడునేందుకు.. ఈనెల 13న నల్గొండలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు.

## ఆరు గ్యారెంటీల కోసం అవస్థలు



కాంగ్రెస్ పార్టీ పాలన తీరుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలుప్రజల పాలిట గారడీలుగా మారాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫించన్లు, ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఇంత వరకు వాటి ఊసె ఎత్తడం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక వనరులు ఎట్లా సమకూర్చుకుంటుందో స్పష్టత లేదని ఆరోపించారు. అప్పులు తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయ త్నిస్తున్నదని పేర్కొన్నారు. పొదుపు సంఘాల మహిళల సమా వేశంలో అనేక సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చరన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

## కెసిఆర్‌కు మంత్రి ఉత్తమ్ సవాల్

కాళేశ్వరంతో తెలంగాణ సర్వనాశనం

కృష్ణా జలాలపై దమ్ముంటే

చర్చకు రావాలి



## బిఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్

### కాంగ్రెస్‌లో చేరిన పెద్దపల్లి ఎంపి

### పెద్దల సమక్షంలో కండువా కప్పకున్న వెంకటేశ్

### సిఎం రేవంత్, మల్లు భట్టి తదితరుల హాజరు

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. వరుసగా నేతలు బాఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. తాజాగా పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ ముఖ్య నేతల సమక్షంలో వెంకటేష్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అంతకుముందు ఢిల్లీలో రేవంత్ రెడ్డితో కలిసి కారులో కేసీ వేణుగోపాల్ నివాసానికి వెళ్లారు. అక్కడ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ నేతలు మల్లు రవి, హస్తం పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు. అందరి సమక్షంలో ఎంపీ వెంకటేష్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు వేణుగోపాల్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మరికొంతమంది వెంకటేష్ అనుచరులు కూడా కాంగ్రెస్‌లో చేరారు. ఈ తరుణంలో వెంకటేష్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం వెంకటేష్ పెద్దపల్లి ఎంపీగా ఉన్నారు.



## హైదరాబాద్ సహా 17 ఎంపీ స్థానాలు బీజేపీ టార్గెట్

పాతబస్తీలోనూ హిందువులంతా

ఓటుబ్యాంకుగా మారబోతున్నరు

అసెంబ్లీ ఎన్నికల్లో లక్షలాది భోగస్ ఓట్లు పడ్డాయి

భారీ ఎత్తున ఓట్లు గల్లంతయ్యాయి

ఈరోజు రాత్రి హుజూరాబాద్ లోని రంగాపూర్ లో రాత్రి బస చేస్తున్నా

దేశానికి దిశ దశ చూపేది నరేంద్రమోదీ మాత్రమే

బీజేపీలో చేరే వారికే రాజకీయ భవిష్యత్తు

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు

కరీంనగర్ లో అభివృద్ధి పనులకు శ్రీకారం



## రేవంత్ అసభ్యపదజాలంపై కవిత ఆగ్రహం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. 'ఎక్స్' వేదికగా సీఎం వైఖరిపై మండిపడ్డారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌పై అసభ్య పదజాలం ప్రయోగించిన సీఎం రేవంత్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనపై పోలీసులు కేసు నమోదు చేయకపోతే న్యాయస్థానాలను ఆశ్రయి స్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే, దళిత బిడ్డ బాల్క సుమన్‌పై కేసు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబించిన విధానాలనే ప్రస్తుత ప్రభుత్వం అవలంభిస్తోందని విమర్శించారు. తెలంగాణలో ఢిల్లీ రిమోట్ కంట్రోల్ పాలన రాచరిక వ్యవస్థను తలపిస్తోందన్నారు. సూర్యునిపై ఉమ్మేస్తే అది తిరిగి మీ మీదే పడుతుందన్న విషయం రేవంత్ రెడ్డి మర్చిపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను సాధించిన కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని కవిత వ్యాఖ్యానించారు.

# ఆర్.జి1ఏరియా జి.డి.కే 1,3 ఇంక్లైన్ గనిలో "మల్టి డిపార్ట్ మెంటల్" సమావేశం.

## ఆర్.జి.1ఏరియా జీఎం చింతల శ్రీనివాస్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 6/అక్షరం న్యూస్:**
ఆర్జీ-1 ఏరియా జి.డి.కే 1,3 ఇంక్లైన్ లలో మన సంస్థ,మన గని,మన బాధ్యతలను వివరించే"మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశం"మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశంకు ముఖ్య అతిదిగా ఆర్.జి.1 ఏరియా జియం చింతల శ్రీనివాస్ హాజరై సమావేశాన్ని ప్రారంభించారు ఇట్టి సమావేశం. సమావేశం కమిటి అధికారులచే అన్ని షిఫ్టుల సూపర్ వైజర్లకు,ఉద్యోగులకు అవగాహానా కల్పించటం జరిగింది.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సింగరేణి సంస్థ (చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్) ఎన్.బలరామ్ ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని గనుల పై"మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశం"నిర్వహించుకోవటం జరుగుతుందని అన్నారు.ఇందులో భాగంగా ఆర్.జి.1ఏరియా సంస్థ పురోభివృద్ధికి సాధించవలసిన అంశాల గురించి తెలియజేస్తూ మన సంస్థ,మన గని,మన భాధ్యతలను వివరించే ఇట్టి మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశం నిర్వహిచడం ద్వార తమ వంతుగా ప్రతి ఒక్కరు వివిధ సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంకితభావం,సమిష్టి కృషితో నాణ్యత,ఉత్పత్తి, ఉత్పదకతలు పెంచుటకు సంస్థను ముందుకు తిసుకుపోదాం అనే నినాదంతో కంపెని వ్యాప్తంగా ఇట్టి సమావేశాలను నిర్వహించుకోవటం జరుగుతుందని అన్నారు. ప్రధానంగా ప్రతి ఒక్కరు అంకితబావం, సమిష్టి కృషితో నాణ్యతతో,రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి,ఉత్పాదకతను ప్రణాళికల ద్వార సాధిస్తే సంస్థ లాభాల భాటలో పయనిస్తుందని తెలిపారు. సంస్థ పురోభివృద్ధిలో దూసుకపోయినపుడు సంక్షేమాభివృద్ధి కూడా సాధ్యపడుతుందని తెలిపారు. భూగర్బ గనులలో యంత్రాల వినియోగ సమయం పెంపొందించినప్పుడే కంపెనీకి వ్యయం తగ్గి లాభాలు చేకూరుతాయని సూచించారు.ప్రస్తుతం ఉత్పాదకత వ్యయం కన్నా ఉత్పత్తి వ్యయం ఎక్కువగా ఉన్నందునా యంత్రాలను సరైన సమయం వినియోగించి ఉత్పత్తి శాతం పెంచుకోవాలని సూచించారు.
తదనతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి లోని గనులు వాటి పని తీరు గురించి వివరించారు.ఉత్పత్తి ఉత్పాదకత,బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తరలింపు,నెలల వారిగా నిర్ధెశించిన బొగ్గు ఉత్పత్తి,రవాణా సాదించుటకు ప్రణాళికల గురించి వివరించారు.ఈ ఆర్థిక సంవత్సరం ఆర్ జి 1 ఏరియాకు నిర్ధెశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల గురించి వివరించారు. కంపెని చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు,రాబోయే రోజులలో కంపెని చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలు తదితర విషయాలు అధికార ప్రతినిది వివరించారు. బొగ్గు నాణ్యత ప్రమాణాలు మెరుగు పరుచుటకు చేపట్ట వలసిన ప్రాణాలికలు,నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి కి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.ప్రమాద రహిత సింగరేణిగా"జీరో హార్మ్"సంస్థగా రక్షాణ సూత్రాలు పాటించాలని,ఎలక్ట్రికల్ ప్రమాదాలు జరగకుండా ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటి అధికారులు ఏరియా ఇంజనీరు రాంమూర్తి,ఏజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ,ఏజీ.ఎం ఐ.ఈ.డి ఆంజనేయులు,డి.జిఎం క్వాలిటి అమరెంధర్ రెడ్డి,ఏజంట్ బానోతు సైదులు, మేనేజర్ రమేష్ బాబు,సేఫ్టి అధికారి శ్రీనివాస్,ఫిట్ సేక్రటరి మానాల శ్రీనివాస్,సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ క్రాంతి,ఇంజనీరు రాజన్న అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే విజ్జన్న వీర అభిమాని అండ



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 06(అక్షరం న్యూస్)**
మంగళవారం ఓదెల మండలం లో గూడెం గ్రామానికి చెందిన నంద కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా పై విషయాన్ని మిత్రుల ద్వారా తెలుసుకొని మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు యువసేన వ్యవస్థాపకుడు విజ్జన్న వీర అభిమాని అల్లం వినోద్ కుమార్ ఈ సందర్భంగా తిరుపతి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆర్థిక సాయం చేసిన ముందుకు వచ్చిన అల్లం వినోద్ అన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిట్ల రామ్ ఉప్పల ప్రశాంత్ కర్ర శ్రీధర్ తిప్పారపు ప్రభాకర్. అభిలాష్ ప్రశాంత్ సదానందం రాజ కొంరయ్య చంద్రములతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

### ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్.




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 6/అక్షరం న్యూస్:**
ఫిబ్రవరి16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని మంగళవారం ఆర్ జీ1 సిఎస్ పి రైల్వే కార్మికుల సమావేశంలో ఎస్ సి సి డబ్ల్యూ,ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సీఎస్పీ రైల్వే కార్మికుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పిబ్రవరి 16న జరిగే సమ్మెలో సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని తమ నిరసనను తెలియజేయా లని పిలుపునిచ్చారు.18 రోజుల సమ్మె సందర్భంగా చేసుకున్న ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని, కోలిండియా వేతనాలను తక్షణమే అమలు చేయాలని జీవో నెంబర్ 22 ప్రకారం గా వేతనాలు చెల్లించాలని, చట్ట ప్రకారంగా రావలసిన హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక,కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు,ఫిబ్రవరి16న జరిగే దేశ వ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని,కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను విడదీసి కార్పొరేట్లకు అనుకూలంగా 4కోడ్ లు తయారు చేశారని కార్మికులాన్ని కట్టు బానిసలుగా చేసారని అన్నారు, కార్మిక వ్యతిరేక నాలుగు కోడులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులు తమ సమస్యలను పరిష్కారం కోసం జరిగే ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ,కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఈ రాజేందర్, సిహెచ్ ఐలయ్య,పి వెంకటి,సిహెచ్ రమేష్,శంకర్, నరసయ్య,కే సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెకు పోదాం అభియాన్...





**సూర్యపేట/గరిడేపల్లి/ఫిబ్రవరి 06(అక్షరం న్యూస్ ):-**
గ్రామీణ ప్రాంతాల్లోని ఓటర్లను చేరుకొని, చైతన్య పరచాలన్న లక్ష్యంగా కేంద్ర , రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపు మేరకు గరిడేపల్లి మండలం రేగులగడ్డ తండాలోనీ బీజేపీ కార్యకర్త ఇంట్లో ఉండి గావ్ చలో అభియాన్ (పల్లెకు పోదాం అభియాన్) కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకురాలు చల్ల శ్రీలతరెడ్డి.ఇటి కార్యక్రమంలో శ్రీలతరెడ్డి మరియు బిజెపి బృందం గ్రామంలో పర్యటిస్తూ రోడ్లు, మురికి కాలువల గురించి స్థానిక ప్రజలతో చర్చించారు, అంగన్వాడి పాఠశాలలో ఉన్నటువంటి ఉపాధ్యాయులను కలిసి వారికున్నటువంటి సదుపాయాల గురించి పరిశీలన చేసారు.నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినటువంటి ప్రతి ఒక్క పథకాన్ని గ్రామంలో ఇంటింటికి తీసుకెళ్లే దిశగా గ్రామంలోని యువతను కలిసి నరేంద్ర మోడీ గురించి, వారు చేపట్టిన కార్యక్రమాల గురించి తెలియజేస్తూ ప్రతిఒక్కరూ నమో యాప్ డౌన్లోడ్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.అదేవిధంగా రైతు సంఘాలతో, బిజెపి సీనియర్ నాయకులతో తదితరులతో మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాల గురించి పరిశీలించారు.అనంతరం శ్రీలత రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీనవర్గాలకు అందజేస్తున్నటువంటి పథకాల గురించి ప్రతి ఒక్కరు ఇంటింటికి తెలియజేయాలని, డ్వాక్రా మహిళలకు పొదుపు సంఘాల వారికి శ్రీనిధి లోన్లను అందజేయడంలో కేంద్ర ప్రభుత్వం రుణాలను అందిస్తుందని అన్నారు.బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలయిన రేషన్ బియ్యం,ముద్ర లోన్లు, పీఎం కిసాన్, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్స్, విధి లైట్లు, విశ్వకర్మ యోజన పథకం , స్వచ్ఛభారత్, మహిళలకు ఉజ్వల గ్యాస్ వంటి ఫలాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకోవడం జరిగిందిగత ఎలక్షన్ లో జరిగినటువంటి లోటు పాటులు, 2024 లో జరగబోయే ఎలక్షన్లలో ఓటు శాతాన్ని పెంచే దిశగా ప్రతి ఒక్కరు తోడ్పడాలి అన్నారు. అనంతరం రాత్రి భోజనం చేసి, రేగులగడ్డ తండాలోనే నిద్రించడం జరిగిందిఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర నాయకురాలు, హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి చల్ల శ్రీలతరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కుక్కడపు వెంకటేశ్వర్లు గరిడేపల్లి మండల అధ్యక్షులు నర్సింగ్ అంజయ్య ఉపాధ్యక్షులు నర్సింగ్ నాగ సైదులు సీనియర్ నాయకులు పోలిశెట్టి అంజయ్య శేషగిరిరావు రేగులగడ్డ తండ బూత్ అధ్యక్షులు బానోతు చిరంజీవి, మండవ సత్యం, బానోతు సైదులు, బానోతు రమేష్, బానోతు నాగార్జున్, కొమ్రరాజు అంజి, బానోత్ వీర, బానోతు భాను, తేజావత్ నవీన్, బానోతు సాయి, బానోతు గజేంద్ర, నేరేడుచర్ల పట్టణ బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి బూతు అధ్యక్షులు ఎ.శంకర్ రెడ్డి , వెన్నం సురేష్ దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పద్మశాలి సేవ సంఘంలో ఉచిత వైద్యం అందించిన డాక్టర్ రాజేశ్వర ప్రసాద్



**హనుమకొండ, పరకాల, ఫిబ్రవరి 06, అక్షరం న్యూస్.**
శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సేవా సొసైటీ ఆధ్వర్యంలో పులిగిల్ల గ్రామములో సొసైటీ చైర్మన్ డాక్టర్. పి.రాజేశ్వరప్రసాద్ ఉచిత వైద్య సేవలు అందిస్తూ ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి బాసని దయాకర్, సహాయ కార్యదర్శి దుంపేటి నాగరాజు, పులిగిల్ల గ్రామ కమిటీ అధ్యక్షులు మంత్రి లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి కల్యనపు యాదగిరి , యూత్ అధ్యక్షులు కొండ శ్రవణ్ , పద్మశాలి సంఘం నాయకులు చల్ల లక్ష్మణ్ , మెడికల్ రిప్ సతీష్ వారి బృందం తదితరులు పాల్గొన్నారు.

## సానిటేషన్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 06 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా మజీద్ దేవుడి వద్ద సానిటేషన్ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత రెడ్డి మంగళవారం రోజున పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని ప్రజలందరూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేయాలని చెత్తను రోడ్లపై మురికి కాలువలో వేయకుండా విజిల్ వేస్తూ వచ్చే మా మున్సిపల్ సనిటేషన్ సిబ్బందికి అందజేసి పెద్దపల్లి పట్టణాన్ని స్వచ్ఛ పెద్దపల్లిగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షాహిదా సాబిర్ ఖాన్ సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి పులిపాక రాజు బొంగోని అనిల్ జవాన్ కరుణాకర్ మరియు మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



**కొడకండ్ల,జనవరి06(అక్షరం న్యూస్):**
కొడకండ్ల మండల కేంద్రంలోని బస్ స్టాండ్ చౌరస్తాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ దిష్టిబొమ్మను మంగళవారం రోజున కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 6/అక్షరం న్యూస్:**
రూ.500లకే గ్యాస్ సిలీండర్,200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలును మంత్రివర్గంలో ఆమోదింపజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరుహామీలను అమలుపరచాలనే ఉద్దేశ్యంతో ఇచ్చిన మాట తప్పకుండా అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీలో రూ.10లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా మరొక రెండు హామీలను నెరవేరుస్తూ రూ.500లకే గ్యాస్ సిలీండర్, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఈ రెండు హామీలను క్యాబినెట్ మంత్రివర్గం ఆమోదించడాన్ని హర్షిస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్,కార్పొరేటర్ కొలిపాక సుజాత హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 60రోజుల ప్రజా పాలనను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి కి ప్రజల్లో అశేష ఆధరణ పొందినందుకు శుభాకాంక్షలు తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు జవాబుదారి విధానం లేకపోవడం వల్ల చాలా అవినీతి జరిగిందని,లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకోవడంకోసం కమీషన్ల పేరిట లక్షల కోట్లు వెచ్చించి కాళేశ్వరంప్రాజెక్టు నిర్మాణం చేస్తే కృంగిపోయి ప్రాజెక్టు ప్రశ్నార్థంగా మారిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల ను ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేస్తుందని రాష్ట్ర ప్రజలు నమ్ముతున్నారని,అధికారంలోకి వచ్చిన తరువాత రెండు హామీలు,ఇప్పుడు తాజాగా మరో రెండు హామీలు అమలు చేయడం వల్ల ప్రజల్లో బలమైన విశ్వాసాన్ని నెలకొల్పిందన్నారు.ముఖ్యంగా మహిళా సోదరిమణులకు గ్యాస్‌ను రూ.500లకే సిలీండర్ ఇవ్వడం వల్ల మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని,ఇదే స్పూర్తితో కార్యకర్తలు పార్లమెంట్ ఎన్నికల్లో విజయం ఢంకా మోగిస్తారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాతిపెల్లి రవి,పాతిపెల్లి ఎల్లయ్య,పెద్దెల్లి ప్రకాష్,దాసరి సాంబమూర్తి,మల్లికార్జున్,బొమ్మక శ్కైలజ రాజేష్, వెంగళ పద్మబాబు,జిల్లా కమిటీ నాయకులు సుతారి లక్ష్మణ్‌బాబు,కొప్పుల శేఖర్,కళ్యాణి సింహాచలం, గడ్డం శేఖర్,ఆడెపు రవి,అనుమ సత్యనారాయణ, రహీం,కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు గట్ల రమేష్,కౌటం సతీష్,దాసరి విజయ్,పంజా శ్రీనివాస్, ఉదయ్ రాజ్,నజీమోద్దీన్,దూళికట్ట సతీష్, ఫజల్, బెంద్రం రాజిరెడ్డి,గుంపుల తిరుపతి,చంద్రమోహన్, గుమ్మడి రవి,దీపక్,మద్దెల శ్రీనివాస్,మాలెం మధు, నాయకురాళ్లు రజిత,శోభ,జ్యోతి,కనకలక్ష్మి,లావణ్య, డివిజన్ అధ్యక్షులు మల్లయ్యగౌడ్,సిరిశెట్టి సతీష్, రాజ్‌కుమార్,ప్రవీణ్,అనీల్,వంశీ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాని పరిరక్షించాలి

### కృప రకంగా చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి.




**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ ఫిబ్రవరి 6.**
ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించాలని పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి పట్టణ వ్యాపారులకు, ప్రజలకు సూచించారు. మంగళవారం పురపాలక సంఘం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్లాస్టిక్ నిషేధం పై వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, కమిషనర్ కటకంగూరి ప్రసన్న రాణి లు మాట్లాడుతూ ప్లాస్టిక్ తయారీలో ఉపయోగించే రసాయనాల వల్ల పర్యావరణ సమతుల్యత సమస్యలు కలుగుతాయని కావున సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదించి పర్యావరణ అనుకూల జనపనార సంచులు, బయోడీగ్రేడబుల్ సంచులు మాత్రమే వినియోగించాలని నాన్ వెజ్ వ్యాపారస్తులు కస్టమర్లకు టిఫిన్ బాక్సులు వాడకంపై అవగాహన కల్పించాలని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చేందుకు సహకరించాలని కోరారు.ఈ సదస్సులో సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీహరి, రాజేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ క్రాంతి, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## మైనారిటీ గురుకులాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తు గడువు ఫిబ్రవరి 15 వరకు పొడిగింపు

**-జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్.**
**-5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు, 6,7,8 తరగతులలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం**



**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -06 అక్షరం న్యూస్**
మైనారిటీ గురుకులాలలో ప్రవేశాల కొరకు ఫిబ్రవరి 15 వరకు గడువు పొడిగించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల/కళాశాలలలో 5 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు, అలాగే 6, 7, 8 తరగతులలో మిగిలిన సీట్లకు www.tmreis.telangana.gov.in వెబ్ సైట్ లో ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే సమయంలో పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్, జనన ధృవీకరణ పత్రం లేదా స్టడీ సర్టిఫికేట్, కుటుంబ ఆదాయ సర్టిఫికేట్, కులం సర్టిఫికేట్ (అవసరమైనచో), సెల్ నంబరు, నివాస ధృవీకరణ సర్టిఫికేట్ జత చేయాలని అన్నారు. మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలపై ఇతర వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి, పాఠశాలల లేదా కళాశాలల ప్రిన్సిపాళ్లను ( పెద్దపల్లి గర్ల్స్ స్కూల్ %--% 7331170848, పెద్దపల్లి గర్ల్స్ కాలేజీ %--% 9603313883, రామగుండం బాలుర స్కూల్%--%7331170845, రామగుండం బాలుర కాలేజీ %--% 9948978628, మంథని గర్ల్స్ స్కూల్ -7995057944, మంథని గర్ల్స్ కాలేజీ - 7995057944 నందు సంప్రదించాలని మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.

# అంతరాష్ట్ర దొంగలు అరెస్ట్

## జల్సా లకు అలవాటు పడి దొంగతనాలు

**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 6 అక్షరం న్యూస్**

జల్సాలకు అలవాటుపడి, సులభమైన మార్గంలో డబ్బులను సంపాదించాలని దొంగాతనలని వృత్తిగా ఎంచుకొని పెద్దపల్లి టీచర్స్ కాలనీ నందు ఇంట్లో దొంగతనానికి పాల్పడిన ఇద్దరు దొంగలని పెద్దపల్లి పోలీసులు అరెస్టు చేశారు.పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని టీచర్స్ కాలనీ లో నివసిస్తున్న ఎర్రవెల్లి వేణు గోపాల్ రావు, %ం/ా% మురళీధర్ రావు వృతి రిత్య రైస్ మిల్ ఏజెంట్ గా పని చేస్తాడు, తేది నాడు ఉదయం వారి పని నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్లి, తిరిగి ఇంటికి వచ్చి చూడగా వారి ఇంటి తాళం కట్ చేసి ఉండగా వారు ఇంటిలోకి వెళ్లి చూసే సరికి వారి లాకర్ లో దాచుకున్న 1) రెండు బంగారు గాజులతో పాటు ఇతర బంగారు ఆభరణాలు 18 తులలు కనిపించలేదని, అలాగే వారి ఇంటి దగ్గరలో గల ఒక ఇంటిలో కుడా దొంగతనం జరిగిందని వేణుగోపాల్ రావు అదే రోజు పిర్యాదు ఇవ్వగా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో సి ఆర్ 49/2024 క్రింద కేసు నమోదు చేయడం జరిగింది.

**పట్టుబడిన నిందితుల వివరాలు:**

మనిగండ్ల విజయ్ కుమార్ ఏ చిన్న: 39 , భగత్ సింగ్ నగర్ కకు తుబుల్లాపూర్, రంగారెడ్డి స్వస్థలం రాగవపురం, సిద్దిపేట, మిర్బ్పూరి రాజు 38 , మోట్లపల్లి, మొగుళ్ళపల్లి మం!!, %జీా% భూపాలపల్లి జిల్లాకు చెందిన నిందితులను అరెస్టు చేశారు.

వారి నుండి బంగారు ఆభరణాలతో పాటు లక్షల 40 వేల రూపాయల నగదు పల్సర్ బైకు స్వాధీనం తీసుకున్నట్టు పోలీసులు తెలిపారు.

నేర విధానం:

మనిగండ్ల విజయ్ కుమార్ ఆటో నడుపుకుంటూ జీవిస్తూ, జల్సాలకు అలవాటుపడి గతంలో జనగాం నందు చేసిన దొంగతనం కేసులో 2023 మార్చి నెలలో జనగామ జైలుకు వెళ్లినాడు. జైలు లో మంచిర్యాల రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం పై మహిళా మేడలో నుండి చైన్ తెంపి జైలుకు వచ్చిన మిర్బ్పూరి రాజు పరిచయం అయినాడు. వీరిద్దరి జైలు నుండి విడుదల అయిన తర్వాత వారిద్దరూ తరుచు కలుస్తూ దొంగతనాలు చేయాలనీ పథకాలు పన్నుతూ తిరుగుతున్న క్రమంలో దొంగతనాలు చేయనికి వెళ్లి వీణవంక దగ్గర ఆగష్టు నెలలో బైక్ ఆక్సిడెంట్ అయి ఇద్దరు గాయపడ్డారు. ఆ గత 20 రోజుల క్రితం మళ్ళీ వారు దొంగతనం చేసి డబ్బులు సంపదిచాలనే పెద్దపల్లి లో అయితే ఎవరు వారిని గుర్తించరని నిర్ణయించుకొని తేది. 31.01 24 నాడు ఉదయం జమ్మికుంటలో కలుసుకొని %ూా%2 రాజు యొక్క పల్సర్ బైక్ పై కాల్వ శ్రీరాంపూర్ మీదుగా హనమంతునిపేట్ కి వచ్చి అక్కడ విజయ్ ఆటో లో, రాజు బైక్ పై వేరు వేరుగా పెద్దపల్లి కి చేరుకొని, రాజు కాపలా గా ఉండగా విజయ్ భూం నగర్, కూనారం రోడ్, టీచర్స్ కాలనీలో తిరుగుతూ టీచర్స్ కాలనీలో మొదటగా రానబోయిన పోచమల్లు అనునతని ఇంటికి తాళం వేసి ఉన్నది చూసి తాళంను తనతో తెచుకున్న రెంచ్ పానతో గొల్లం కట్ చేసి ఇంటిలో దూరి వెతుకగా ఎలాంటి విలువయిన వస్తువులు లేకపోయే సరికి ఆ ఇంటి నుండి బయలుదేరి అదే కాలనీలో ఉన్న పిర్యాది ఇంటిలోకి తాళం కట్ చేసి ప్రవేశించి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు దొంగిలించి కూనారం రోడ్ నుండి ఆటో ఎక్కి బస్టాండ్ కి వెళ్లి అక్కడి నుండి



విజయ్ సుల్తానాబాద్ కి బస్సు ద్వార వెళ్లి అక్కడే బైక్ తో వేచి ఉన్న రాజు తో కలిసి దొంగిలించిన సొత్తు తో సహా పరారైనారు. దొంగిలించిన సోత్తుతో విజయ్ హైదరాబాద్ కి వెళ్లి తన స్నేహితురలయిన రమ్య తో కలిసి, తిరిగి తేది 1.2.24 నాడు హన్మకొండ, నక్కలగుట్ట లోని మనుప్పురం ఫైనాన్స్ లో కొంత బంగారాని కుదపెట్టి 50000/- రూపాయలు లోన్ తీసుకొని, మరికొంత బంగారాన్ని ఆ డబ్బులను ఇచ్చి రమ్య ను హైదరాబాద్ కి పంపి, తెల్లారి 2.2.24 నాడు 2 బంగారు గాజులు, 2 నేక్లేస్ ల ను ఇండియన్ బ్యాంకు లో రాజు పేరు మీద కూడబెట్టి %=o%. 3,20000/- రూపాయలును లోన్ తీస్కొని ఒక లక్ష విత్ డ్రా చేసి విజయ్ కి రాజు ఇచ్చి మిగిలిన డబ్బులను రాజు తన అకౌంట్ లో ఉంచుకుంటాడు. అందులో 80 వేలు వాడుకొంటాడు. హైదరాబాద్ వెళ్ళిన విజయ్ తన స్నేహితురాలుతో కలిసి జల్సాలు చేస్తూ, ఒక ఫోన్ కొని మిగిలిన డబ్బులను ఖర్చు పెట్టాడు. ఆ తర్వాత తేది. 5.2.24 నాడు కుదబెట్టిన బంగారం పోను మిగిలిన బంగారాని అమ్మి డబ్బులు పంచుకుందామని రాజు కి జమ్మికుంట లో కలిసి రాజు తన అకౌంట్ లో ఉన్న డబ్బులు %=o%. 1,40,000/- ఏర్పాటు చేసుకొని విజయ్ తో కలిసి మిగిలిన బంగారు ఆభరణాలు, నగదు, గోల్డ్ లోన్ రశీదులతో బయలు దేరి మంచిర్యాల కు వెళ్తుండగా మార్గం మద్యలో పెద్దకల్వల శివారులో పెద్దపల్లి పోలిస్ వారు పట్టుకొని పైన పేర్కొన్న వాటిని రికవరీ చేయడం జరిగింది.

రమ్య మిగిలిన బంగారు ఆభరణాలతో పరారి లో ఉంది. %ూ 1 ం ూ%.2 లను అరెస్ట్ చేసి ఈ రోజుకు కోర్ట్ నందు హాజరుపరచడమయినది.

కేసును పెద్దపల్లి ఏసిపి, ఎడ్ల మహేష్ గారి ఆధ్వర్యంలో చాకచక్యంగా చేదించిన పెద్దపల్లి సీఐ ఆర్. కృష్ణ, ధర్మారం ఎస్ ఐ ,సత్యనారాయణ, బసంత్ నగర్ ఎస్ఐలు వెంకటేష్, మల్లేష్, పెద్దపల్లి ని, క్రైం టీమ్ సిబ్బంది పోలీస్ కానిస్టేబుల్. ప్రభాకర్, రాజు, శివ లను పెద్దపల్లి డీసీపీ చేతన అభినందించడం జరిగినది.

# లాభదాయక పంటల సాగు వివరాల సేకరణకు క్షేత్రస్థాయి పర్యటన వినియోగించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ఆయిల్ పామ్ సాగుపై ఉన్న ప్రతి సందేహాలను నివృత్తి చేసుకోవాలి**

**-ప్రత్యామ్నాయ పంటల సాగుఆవశ్యకతను గుర్తించి ఇతర రైతులకు అవగాహన కల్పించాలి**

**-రైతులు ముందుగా తమ పొలంలో కొంత విస్తీర్ణం మీద ప్రత్యామ్నాయ పంట సాగు ప్రారంభించాలి**

**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆయిల్ పామ్ సాగును క్షేత్రస్థాయిలో పరిశీలించేందు కు వెళ్తున్న రైతుల బృందంతో సమావేశమైన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి-06 అక్షరం న్యూస్**

లాభదాయక పంటల సాగు వివరాలకు సంబంధించి అన్ని అంశాలను క్షేత్రస్థాయి పర్యటనలో క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులను కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆయిల్ పామ్ సాగును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వెళ్తున్న 25 మంది రైతుల బృందం వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో తన ఛాంబర్ లో సమావేశమై వారితో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి కేరళ, తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాలలో సైతం వరి ధాన్యం సాగు పెరుగుతుందని, దీనివల్ల మార్కెట్లో వరి డిమాండ్ రోజురోజుకు తగ్గుతుందని, ఇప్పటికే గోడౌన్లలో ధాన్యం నిల్వలు పెరిగిపోతున్నాయని, రైతులు ప్రత్యామ్నాయ పంటల దిశగా తప్పనిసరిగా ఆలోచించాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగును వరికి ప్రత్యామ్నాయంగా ప్రోత్సహిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగు లాభాలపై వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారని, అదే సమయం లో రైతులకు నమ్మకం కలిగించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసే రైతులతో నేరుగా మాట్లాడేందు కు కొంతమంది రైతులను ఎంపిక చేసి క్షేత్రస్థాయి పర్యటనకు తీసుకెళుతున్నామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావు పేట మండలం అప్పారావుపేట, దమ్మపేట గ్రామాలలో ఉన్న ఆయిల్ పామ్ సాగు, ప్రాసెసింగ్ విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు పెద్దపల్లి మండలం నుండి ఎంపిక చేసి తిరుమల ఆయిల్ కెం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జిల్లా ఉద్యానవన,




పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో విజ్ఞానిక పర్యటనకు పంపుతున్నామని అన్నారు.రైతులు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లిన సమయంలో ఆయిల్ పామ్ సాగుపై ఉన్న ప్రతి చిన్న సందేహాన్ని నివృత్తి చేసుకోవాలని, ఆయిల్ పామ్ సాగు పంట వేసే సమయంలో అంతర్ పంటల ద్వారా వచ్చే ఆదాయం, ప్రభుత్వం అందించే సబ్సిడీ, 4 సంవత్సరాల కాలం తర్వాత వచ్చే ఆదాయ వివరాలు, మార్కెట్ డిమాండ్, ఇతర అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారురైతులు ముందుగా తమకు నమ్మకం కలిగేందుకు తమ వద్ద ఉన్న భూ విస్తీర్ణంలో కొంతమేర భూమిలో ప్రత్యామ్నాయ పంట సాగు చేయాలని, దాని నుంచి వచ్చే ఆదాయం పరిశీలించిన తర్వాత మిగిలిన భూమిలో విస్తరించవచ్చని కలెక్టర్ తెలిపారు.

క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్తున్న రైతులు అన్ని అంశాలను పరిశీలించాలని, పర్యటన ముగిసిన తరువాత మన పెద్దపల్లి జిల్లాలో సైతం ఆయిల్ పామ్ సాగు పెరిగే విధంగా మిగిలిన రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. భూ సమస్యలు ఉన్న రైతులకు వాటి పరిష్కారం కోసం సమీకృత జిల్లా కలెక్టరేట్లో సహాయ కేంద్రాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని, దీని ద్వారా మన దరఖాస్తు స్థితిగతులు తెలుసుకోవచ్చని, ఈ అంశాన్ని గ్రామాలలో రైతులకు వివరించాలని కలెక్టర్తెలిపారు. అంతకుముందు సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన మ్యూజియంను, భూ సమస్యల సహాయ కేంద్రాన్ని కలెక్టర్ రైతులతో కలిసి సందర్శించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, నాబార్డ్ ఏ.జి.ఎం. జయప్రకాశ్, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం.



**హనుమకొండ, పరకాల, ఫిబ్రవరి 06, అక్షరం న్యూస్.**

పరకాల పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. పరకాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొయ్యాడా శ్రీనివాస్ మాట్లాడుతూ బానిస కుక్క బాల్క సుమన్ నీవు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదు నీవు కెసిఆర్ కేటీఆర్ ల బానిసవు వాళ్ళు విసిరేసిన బొక్కను పట్టుకొని వేలాడుతున్నావు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరిని మోసం చేసిళ్ళు కాబట్టే బిఆర్ఎస్ పార్టీనీ నిన్ను తన్ని తరీమేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేస్తున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ అందిస్తుంటే చూసి ఓర్వలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర సొమ్మును కాజేసీ కోట్లాది రూపాయలు కూడబెట్టుకున్న మీరు ఈరోజు మాట్లాడుతున్నారా? బిడ్డా బానిస కుక్క బాల్క సుమన్ గుర్తుపెట్టుకో రాష్ట్రంలో ఎక్కడ తిరిగిన నీకు చెప్పుల దండాలు పడడం ఖాయం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు సూర సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు పోరండ్ల వేణు, మంద నాగరాజు, కోలుగురి రాజేశ్వర్ రావు, ఎం .డి రంజాన్ అలీ, పూజారి సాంబయ్య, చిన్నాల గోనాద్, బుర్ర రాజమౌళి, ఆలేటి రాజు, యం.డి షఫీ, దిలీప్, గూడెల్లి సదన్ కుమార్, మహమ్మద్ అష్రఫ్, మెరుగు శ్రీనివాస్, పసుల విజయ, లక్కం వసంత, మడికొండ లలిత, తిరుపతి రావు, గొట్టే రమేష్, మచ్చ సుమన్, బొచ్చు భాస్కర్, ఏకు బొబ్బిలి, బొచ్చు సల్మాన్, బొచ్చు భాస్కర్, బొచ్చు అనంత్, కుమార్, గోపి, సురేష్, రవికుమార్, హాజీ, బాలు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ జి 1 ఏరియాలో రక్షణ సమీక్షా సమావేశం.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 6/అక్షరం న్యూస్:**

అర్జీ -1 ఏరియా జీఎం కార్యలయంలో మంగళవారం ఆర్ జి1ఏరియా అదికారులు,ఏజెంట్స్,మేనేజర్, సూపర్ వైజర్లు లతో రక్షణ పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశంకు జీఎం సేఫ్టీ (కార్పొరేట్)కె.గురవయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ రక్షణ సమీక్షా సమావేశంకు ఆర్ జి 1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించటం జరిగింది.ఈ సమావేశం లో జీఎం సేఫ్టీ (కార్పొరేట్) కె.గురవయ్య మాట్లాడుతూ గనులలో సేఫ్టీ రక్షణ చర్యలు ఏలక్ట్రికల్ రక్షణ ప్రమాదాలు జరుగకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.బొగ్గు ఉత్పత్తి అయిన దగ్గరి నుండి బొగ్గు రవాణా అయ్యేంత వరకు ప్రతి చోటా తగిన రక్షణ సూత్రములను పాటించాలని తెలిపారు.ఈ సందర్భంగా ఉపరితల అండర్ (గౌండ్ గనులలో ప్రమాదాల నివారణకు ఏవిధమైన రక్షణ చర్యలు చేయాలో,ప్రమాదాలు జరగకుండా చేపట్ట వలసిన జాగ్రత్త చర్యలు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించటం జరిగింది.పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా గనులలో తీసుకుంటున్న రక్షణ చర్యలు,ప్రమాదాలు అరికట్టుటకు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి అందరికీ వివరించటం జరిగింది.గని లో రక్షణ చర్యలు సక్రమంగా ఉన్నాయో లేదా ప్రతి రోజు పరీక్షించి తగిన చర్యలుతీసుకోవాలని ,ప్రమాదాలు లేని సింగరేణిగా తీర్చిదిద్దాడానికి మన వంతు కర్తవ్యాన్ని నెరవేర్చాలని కోరారు.ప్రమాదాలు లేని సింగరేణి గా తీర్చిదిద్దాడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో జీఎం సేఫ్టీ ఆర్ జి, బెల్లంపల్లి రీజియన్ కే.హెచ్.ఎన్.గుప్తా, ఎస్.ఓ.టు జిఎం రాం మోహన్,ఏరియా ఇంజనీరు రాం మూర్తి, ఏజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ, జీడికే ఓసీ 5 పిఓ కె. చంద్ర శేఖర్,ఏజంట్ చిలక శ్రీనివాస్, బి.సైదులు,ప్రాజెక్ట్ ఇంజనీరు ఎన్.వి. రావు,డిజీఎం సివిల్ నాగేశ్వర్ రావు,డిజీఎం ఏరియా వర్క్ షాప్ మదన మోహన్,మేనేజర్స్ నెహ్రూ,రమేశ్ కుమార్, తిరుపతి,రాందాస్,ఎస్.ఈ (ఈ,ఎం) దాసరి శ్రీనివాస్ ఇతర తదితరులు పాల్గోన్నారు.



## విశిష్ట ప్రతిభ అవార్డుతో జర్నలిస్టు శ్రీనివాస్‌ను అభినందించిన ఎమ్మెల్యే వివేక్

**సీనియర్ జర్నలిస్టు కలువల శ్రీనివాస్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు**



**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,ఫిబ్రవరి6,(అక్షరం న్యూస్):**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు కాబడిన కలువల శ్రీనివాస్ కు విశిష్ట ప్రతిభ అవార్డు ఇటీవల కాలంలోనే రావడంతో చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జర్నలిస్టు శ్రీనివాస్ ను అభినందించారు.ఆ క్రమంలో చూస్తే పట్టణంలోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో ఆరోజు చేపట్టిన కార్యక్రమంలో మాజీ ఎంపీ స్వర్గీయ వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ..జెసిఐ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ కలువల శ్రీనివాస్ జర్నలిస్టుకు ప్రధానం చేసిన విశిష్ట ప్రతిభ అవార్డు సేవలపై ప్రశంసించారు.ఆ సందర్భంగా జర్నలిస్ట్ శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలపడేమే కాకుండా అవార్డు వచ్చిన విషయాలను కూడా తెలుసుకొని ఎమ్మెల్యే అభినందించారు.ఆ కార్యక్రమంలో క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కలువల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి రామిల్ల శ్రీనివాస్,ట్రెజరర్ పరికిపండ్ల రాజు,ఉపాధ్యక్షులు తుముల భవిష్యత్,ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలు దాసరి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు ఎండి.అబ్దుల్ అజీజ్,యువ నాయకులు సత్యపాల్,పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యకు వెళుతున్న భక్తులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి.




**హనుమకొండ, పరకాల, ఫిబ్రవరి 06, అక్షరం న్యూస్.**

భారతదేశం గర్వించదగ్గ అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం అయిన తర్వాత పరకాల నుండి బిజెపి ఆధ్వర్యంలో అయోధ్యకు బయలుదేరిన భక్తులకు మంగళవారం కాజీపేట రైల్వే స్టేషన్లో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ శ్రీ బాల రాముని దర్శనానికి వెళ్తున్న భక్తులకు అన్ని శుభాలు కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ బిజెపి అధ్యక్షుడు మార్త బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## కబ్రస్థాన్ జాగా కిదర్ గయే...!

**-ఆగ్రహిస్తున్న ముస్లిం కులస్తులు..!!**

**స్థానిక తాసిల్దార్ విచారణ చేపట్టాలి...**





**భద్రాద్రి కొత్తగూడెం,పినపాక, ఫిబ్రవరి 06(అక్షరంన్యూస్):**

పినపాక మండల కేంద్రంలోని చెరువు శివారులో ప్రభుత్వ భూమి 512/1 సర్వే నెంబర్లు 2.05 గుంటల భూమిని గతంలో అధికారులు ప్రభుత్వం స్థలాన్ని ముస్లిం కులస్తులకు సర్వే నిర్వహించి కబరస్థానం కేటాయించారు. ఈ భూమిని కొందరు కబ్జా చేసి పంట వేస్తూ సాగు చేస్తున్నారు. దీంతో ముస్లిం కులస్తులు మరణించినప్పుడు స్థలం లేక ఇబ్బందుల గురవుతున్నామని ముస్లిం కులస్తులు అగ్రహిస్తున్నారు. స్థానిక రెవిన్యూ అధికారులు ఈ స్థలంపై విచారణ చేపట్టి కబ్జాదారులపై చర్యలు చేపట్టాలని కోరుచున్నారు.కబరస్థానం కబ్జా దుర్మార్గం అని పినపాక కాంగ్రెస్ మైనార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ దస్తగిరి మండల కేంద్రంలోని కభరస్థానం కబ్జా చేయడం దుర్మార్గం మనీ కాంగ్రెస్ పార్టీ పినపాక గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ దస్తగిరి అన్నారు. ప్రభుత్వం ముస్లింలకు 512/1 సర్వే నెంబర్లు 2.05 గుంటల భూమిని. పినపాక చెరువు శివారులో ఆనాడు రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి ముస్లిం సోదరులకు ఇచ్చిన స్థలాన్ని కొందరు కబ్జా చేసి సాగు చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. రెవెన్యూ అధికారులు తక్షణమే విచారణ చేపట్టి ముస్లిం సోదరులకు న్యాయం చేయాలని కోరుచున్నారు.

కబ్జాదారులపై చర్యలు చేపట్టాలి: మైనార్టీ నాయకుడు సైద్ ఇమామ్

పినపాక చెరువు కింద కబ్జా అయిన స్థలాన్ని అధికారులు చర్యలు చేపట్టి కబరస్థానం స్థలాన్ని ముస్లింలకు అప్పగించాలని పినపాక గ్రామ మైనార్టీ నాయకుడు కోరారు. కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని కోరారు.

## తుమ్మలను కించపరిస్తే సహించేది లేదు

**- తుమ్మల అభిమానపాత్రుడు కోలేటి భవానీ శంకర్...**



**భద్రాద్రికొత్తగూడెం, పినపాక,ఫిబ్రవరి 06( అక్షరం న్యూస్):**

తుమ్మల వీరాభిమాని బిఆర్ఎస్ నాయకులు కోలిటి భవానిశంకర్ సోమవారం తుమ్మలపై వచ్చిన తప్పుడు ఆరోపణలను ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.తుమ్మల వ్యక్తిత్వం తెలిసిన వారెవరు ఇలాంటి తప్పుడు వార్తలు పెట్టరు.మంత్రివర్గ సమావేశంలో రేవంత్ తుమ్మలమధ్య మాటల యుద్ధం జరిగిందని, నీ భాష బాగాలేదని తుమ్మల అంటే, ఏం చేయాలో ఎలా మాట్లాడాలో నాకు తెలుసు అని రేవంత్ రెడ్డి అన్నాడని, అసంతృప్తితో తుమ్మల వెంటనే సమావేశం నుండి బయటకు వచ్చారని వార్త వచ్చింది. అసలు క్యాబినెట్ మీటింగ్ లో ఏదైనా రహస్యం మాట్లాడాలనుకుంటే సమావేశం తర్వాత అధికారులను బయటకు పంపించి మంత్రులు మాట్లాడుతారు. ఆ విషయం తెలియని మూరు?లు ఇలాంటి వార్తలను పెడుతున్నారు. ఒకవేళ మాటపడే పరిస్థితి వస్తే ఒక నిమిషం కూడా ఆయన పదవిలో ఉండడని పదవుల కోసం ప్రాకులాడే వ్యక్తి తుమ్మల కాదు అని, ఈ విషయం గుర్తుంచుకోవాలని అన్నారు.శ్రీ ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు,కేసీఆర్ లే ఆయనను గౌరవించేది. అలాంటి వారిపై ఇలాంటి వార్తలు సృష్టించేవారు అబాసుపాలు అవుతారని, ఎవరెస్టు పర్వతమంత ఎత్తులో ఆయన వ్యక్తిత్వం ఉంటుందని, ఇలాంటి తప్పులు వార్తలు సృష్టించవద్దని హితవు పలుకుతున్నాను అని అన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల ఉద్యోగ భద్రత కోసం సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**గ్రామపంచాయతీ కార్యదర్శికి సమ్మె నోటీస్ అందించిన కార్మిక సంఘాలు**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఫిబ్రవరి 6/ అక్షరం న్యూస్ : గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనాల అమలు కోసం ఈ నెల 16వ తారీకు జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేసి కార్మికుల ఐక్యతను చాటాలని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం నాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కి కార్మిక సంఘాలతో కలిసి సమ్మె నోటీస్ ని అందించారు. ఈ సందర్భంగా ఎంపీ నర్సారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ సర్కార్ కార్మిక చట్టాలను కాలరాస్తుందని విమర్శించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అదేవిధంగా రైతులు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16 తారీకున భారతదేశ వ్యాప్తంగా కార్మిక సమ్మె గ్రామీణ బంధుని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా పదవ తారీఖున అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు రాయల రాములు శ్రీను రవి పంచాయతీ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు

## కటౌట్ ల ఏర్పాట్లపై అధికారులు కఠినంగా వ్యవహరించాలి

- **ఎం బి నర్సారెడ్డి సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఫిబ్రవరి 6/ అక్షరం న్యూస్ : రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్న భారీ భారీ కటౌట్లపై అధికారులు కఠినంగా వ్యవహరించి ప్రమాదాలు నివారించాలని ఎంబి నర్సారెడ్డి కోరారు. ప్రధానంగా మూలమలుపుల వద్ద పెద్ద పెద్ద కటౌట్లు ఏర్పాటు చేయడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. పంచాయతీ అధికారులు ట్రాఫిక్ పోలీస్ వారు ఇటువంటి కటౌట్లు ఏర్పాటు చేసే వారి పట్ల కఠినంగా వివరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణంలో ఇటీవల కాలంలో యువత అతివేగంతో ద్విచక్ర వాహన నిలబడుతున్నారని వారి పట్ల ట్రాఫిక్ పోలీసులు దృష్టి పెట్టి వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరారు. సోమవారం నాడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడికి అతివేగంతో పాటు కొత్త మార్కెట్ సెంటర్లో ఏర్పాటు చేసిన భారీ కటౌట్ కారణమని ఆయన ఆరోపించారు. ట్రాఫిక్ పోలీసు వారు కేవలం చలానాలపైనే దృష్టి సారించకుండా అతివేగంతో ద్విచక్ర వాహనాలు నడిపే యువతపై దృష్టి పెట్టి వారికి కౌన్సిలింగ్ ఇస్తూనే మైనర్లకు ద్విచక్ర వాహనాలను ఇచ్చే తల్లితండ్రులను పట్ల కూడా ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరించాలని కోరారు. గ్రామపంచాయతీ వారి అనుమతి లేకుండా రోడ్లపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పంచాయతీ అధికారులు వెంటనే తొలగించాలని కోరారు

## శభాష్ పోలీస్ అన్నా..

- **పోలీసులు అంటే కేవలం రక్షణ కల్పించడమే కాదు, మానవత్వాన్ని కూడా చాటుతారు అని నిరూపించారు 151 బేటాలియన్ సి ఆర్ పి ఎఫ్ జవాన్లు.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఫిబ్రవరి 6/ అక్షరం న్యూస్ : ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నామంటున్న పోలీసు అధికారులు తమదైన శైలిలో సామాన్యులకు కూడా సాయం చేస్తున్నారు. ఇదే కోణంలో పలువు సిఆర్పిఎఫ్ అధికారులు రోడ్డు ప్రమాదంలో గాయపడిన పలువురు గిరిజనులు గమనించి తమ వాహనంలో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించి ప్రాణాలు కాపాడారు. వివరాలలోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఏజెన్సీలోని చర్ల మండలం కలివేరు 151 బెటాలియన్ చెందిన కుమారస్వామి అనే జవాన్ మెడికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు ఈ క్రమంలో పలువురు సిఆర్పిఎఫ్ సిబ్బందిని వైద్య చికిత్సల నిమిత్తం భద్రాచల ఆసుపత్రికి తీసుకుని వెళ్లి చికిత్స అనంతరం సిఆర్పిఎఫ్ వాహనంలో తిరిగి క్యాంపుకు వెళుతున్న సమయంలో దుమ్ముగూడెం మండలం తురుబాక గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు గాయపడిని విషయాన్నీ గమనించిన వెంటనే స్పందించిన సదరు సిఆర్పిఎఫ్ సిబ్బంది స్వతహాగా వైద్య సిబ్బంది కావడంతో ప్రథమ చికిత్స నిర్వహించి తమ వాహనంలో క్షతగాత్రులను ఎక్కించుకొని తిరిగి భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేర్చి సకాలంలో వైద్య సహాయం అందించారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురిలో ఒకరు మరణించగా సకాలంలో చికిత్స అందడంతో మీగాతా ఇద్దరినీ వైద్యులు కాపాడగాలిగారు . ఎప్పుడు విధి నిర్వహణలో బిజీగా ఉండే సిఆర్పిఎఫ్ సిబ్బంది ఇలా రోడ్డు ప్రమాదంలో గాయపడిన సామాన్య గిరిజనులు ప్రభుత్వ ఆసుపత్రికి తమ వాహనంలో చేర్చి సకాలంలో వైద్య సేవలు అందించడంలో సహాయ పడిన నేపథ్యంలో భద్రాద్రి ఏజెన్సీలోని ప్రజలంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు



## కల్పవృక్ష నారసింహునికి పంచామృతాభిషేకం......

- **ఇక్కడ అభిషేక తీర్థం కొరకు పోటీ పడుతున్న భక్తులు....**
- **ఎటువంటి సమస్య అయినా ముడుపు కడితే తీరుతుందని విశ్వాసం**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 6/ ఆకధరం న్యూస్ : కోరిన కోర్కెలు తీర్చే కల్ప వృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమంలో మంగళవారం ఏకాదశి ని పురస్కరించుకొని స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేయడం జరిగినది. ఈ సందర్బంగా ఆశ్రమ నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ ప్రతి నిత్యం కల్పవృక్ష నారసింహ స్వామికి విశేష పూజలు జరుగుతాయని అలానే ఈరోజు ఏకాదశి ని పురస్కరించుకొని స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేయడం జరిగినదని అన్నారు. ఇక్కడ కోరిక కోరుకుంటే తప్పకుండ నెరవేరుతుందని భక్తుల విశ్వాసం అందుకే ప్రతి నిత్యం భక్తులు వందల సంఖ్యవస్తున్నారని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు ,విద్య, ఉద్యోగం, విదేశీయానం,కోసం భక్తులు ప్రతి నిత్యం ముడుపులు కడుతూ పూజలు చేస్తుంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి ఎంపిక



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 6/ అక్షరం న్యూస్ : ఈనెల మూడవ తారీఖున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరం వాళ్ళు జిల్లా స్థాయిలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సోషల్ బిట్ ఎగ్జామ్ నిర్వహించడం జరిగినది. ఈ ఎగ్జామ్ లో భద్రాచలం త్రివేణి పాఠశాలకు చెందిన 10వ తరగతి చదువుతున్న ఇ. రేఖా తేజస్విని రాష్ట్ర స్థాయికి ఎంపిక అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జంగాల మంజుల మాట్లాడుతూ రేఖా తేజస్విని అభినందించడం జరిగినది. త్రివేణి పాఠశాల కేవలం పాఠశాలలో జరిగే పోటీలకే కాకుండా జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో కూడా మా యొక్క విద్యార్థులు ప్రతిభ కనబరుస్తారని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఇ. రేఖా తేజస్విని నీ అభినందించారు. ఈ యొక్క స్ఫూర్తితో విద్యార్థిని విద్యార్థులు అందరూ ఇటువంటి పోటీలలో పాల్గొని మంచి ప్రతిభను కనపరచాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమలాదేవి, అకాడమిక్ ఇన్చార్జి నరేష్, క్యాంపస్ ఇన్చార్జి సందీప్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా గైడ్ టీచర్ రమేష్ ను అభినందించడం జరిగినది.

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 06/ అక్షరం న్యూస్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మణికొండ కౌన్సిలర్ పద్మారావు ఖండించారు. మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను నెక్నంపూర్ చింత చెట్టు వద్ద దగ్ధం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బాల్క సుమన్ అహంకారుతపూరితంగా మాట్లాడుతున్నాడు అన్నారు. ఇదే తీరు వ్యవరిస్తే కాంగ్రెస్ నాయకులు ఆయనకు తగిన గుణపాఠం చెప్తా అన్నారు. బాల్క సుమన్ బేషరతుగా క్షమాపణ లు చెప్పాలని డిమాండు చేశారు .లేదంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు తగిన శాస్తి చేస్తామన్నారు. బాల్క సుమన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు జితేందర్, ఎస్. కిరణ్ కుమార్, పురుషోత్తం, ఎస్. ప్రవీణ్, కస్తూరి సతీష్, అహ్మద్ షా ఖాన్, షేక్ హాజి, రమేష్,మహేష్ రెడ్డి, మాయని శివ, కస్తూరి శ్రావణ్ , శరత్, బబ్జాని, ప్రవీణ్ కుమార్, ప్రభావతి, మహేందర్ రెడ్డి, శేషు, పవన్, ఆకాష్, ప్రదీప్, భారత్, షానవాజ్ ,శ్రీకాంత్, గణేష్ , నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీగా వ్యవహరించిన గ్రీన్ భద్రాద్రి మాజీ ప్రెసిడెంట్, కామిశెట్టి కృష్ణార్జునారావు...

- **భద్రాచలం పోలీస్ ల సమక్షంలో బ్యాగ్ అప్పగింత**
- **నిజాయితీగా వ్యవహరించి న కృష్ణార్జున రావు ను అభినందించిన పోలీసులు**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 6 /అక్షరం న్యూస్ : గత వారం రోజుల క్రితం హైదరాబాదు నుండి భద్రాచలం కు బస్సులో కృష్ణార్జున రావు వస్తుండగా, ఒక గుర్తుతెలియని బ్యాగు లభ్యం కాగా, అందులో విలువైన వస్తువులు ఉన్నప్పటికీ నిజాయితీతో వ్యవహరించి, అందులో లభ్యమైన అడ్రస్ ప్రకారంగా ఎవరని గుర్తించగా, కర్నూలుకు చెందిన విష్ణువర్ధన్ గౌడ్ గా గుర్తించి ఫోన్ ద్వారా సమాచారం తెలియజేసి ఈరోజు భద్రాచలం పోలీసుల ఆధ్వర్యంలో అప్పగించడం జరిగింది, అట్టి లగేజీ బ్యాగ్ లో విలువైన ల్యాప్ టాప్ ఇతర వస్తువులు కలవు.



విష్ణువర్ధన్ గౌడ్ మాట్లాడుతూ, తన బ్యాగు తనకు అప్పగించిన కృష్ణార్జున రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, గ్రీన్ భద్రాద్రి మాజీ ప్రెసిడెంట్ కృష్ణార్జునరావు మరియు కర్నూలుకు చెందిన విష్ణువర్ధన్ గౌడ్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు..

## నార్సింగి ఇన్స్పెక్టర్ హరికృష్ణారెడ్డిని సన్మానించిన కౌన్సిలర్ జి.శివారెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 06/ అక్షరం న్యూస్ : ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు తమవంతు బాధ్యతగా కృషి చేస్తామని నార్సింగి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి అన్నారు. నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ జి.శివారెడ్డి, నూతనంగా సిఐగా బాధ్యతలు చేపట్టిన హరికృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జి.శివారెడ్డి, మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసేందుకు పోలీసులు చేస్తున్న సేవలు ఎంతో గోప్పవన్నారు. తమ ప్రాంతంలో పోలీసులకు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో అందరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. శాంతి భద్రతలకు ప్రాధాన్యం ఇస్తూనే ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సీఐను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టార్ కు వినతి పత్రాన్నిఅందజేసిన దస్తావేజు లేఖర్లు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 6/అక్ష రం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ద్వారాతమ కు వెంటనే లైసెన్సులను జారీ చేయాలని మండల కేంద్రానికి చెందిన దస్తావేజు లేఖ ర్లు మంగళవారం పట్టణ కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ మహమ్మద్ అఫ్జల్ ఖాన్ ను కలిసి వినతి ప త్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో లైసెన్సుల విషయం విన్నవించగా అసెంబ్లీ సమావేశా ల్లో దీనిపై స్పందించి లైసెన్సుల జారీకి హామీ ఇచ్చారని తెలిపారు దానికి సంబంధిం చి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి దస్తావే జు లేఖరుల వివరాలను అప్పటి ప్రభుత్వం రిజిస్టర్ కార్యాలయాల ద్వారా సేకరించి సంబంధిత అధికారుల ద్వారా ప్రభుత్వా నికి అందజేశారని తెలిపారు నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం తమను ఆదుకొని వెం టనే లైసెన్సులను జారీ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ అబ్దుల్ కరీం లక్ష్మణరావు రాజులు మొహమ్మద్ ముక్తార్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకుల ఆరోపణలపై సమగ్ర విచారణకు సిద్ధం


- **అసత్య ఆరోపణలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు**
- **సహకార సంఘం చైర్మన్ పేర్యాల దేవేంద్రరావు**

కోహెడ/సిద్దిపేట,ఫిబ్రవరి 06(అక్షరం న్యూస్)

తాను ప్రభుత్వ భూమి కబ్జా చేసినట్లు కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణకు సిద్ధంగా ఉన్నట్లు సహకార సంఘం చైర్మన్ పేర్యాల దేవేందర్రావు తెలిపారు. కోహెడ శివారులోని సర్వే నెంబర్ 1306, 1307 లో గల దాదాపు 9 ఎకరాల 09 గుంటల ప్రభుత్వ భూమి మొత్తాన్ని అక్రమంగా కబ్జా చేసినట్లు నా పైన కాంగ్రెస్ నాయకులు తప్పుడు, నిరాధార ఆరోపణలు చేసి సమాజంలో నా గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించారని ఆరోపించారు. తన స్వంత భూమి మినహా ప్రభుత్వ భూమి లోకి నేను వెళ్ళలేదు. ఈ విషయంపై సమగ్రమైన విచారణ జరిపించవలసిందిగా బుధవారం స్వయంగా తానే కలెక్టర్ ను కలిసి విచారణ జరిపించాల్సిందిగా కోరనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లు తేలితే ఎటువంటి చర్యలకైనా సిద్ధంగా ఉన్నానని అన్నారు. తన పైన అసత్య ఆరోపణలు చేసి, తాసిల్దార్ కు ఫిర్యాదు చేసి సమాజంలో ప్రతిష్టకు భంగం కలిగించిన వారిపై కోర్టులో పరువు నష్టం దావా వేస్తానని అన్నారు.

## బాల్క సుమన్ పై చర్యలు తీసుకోవాలని ఎస్సైకు పిర్యాదు అందించిన కాంగ్రెస్ నాయకులు...

ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 6( అక్షరంన్యూస్)



మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండించారు. మంగళవారం తల్లాడ పోలీస్ స్టేషన్ నందు బాల్క సుమన్ వ్యాఖ్యలకు నిరసనగా ఎస్సై కొండల్ రావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిపై అవాకులు చావాకులు పేలిన బాల్క సుమన్ పై చట్టపరమైన తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. మరోసారి ఇటువంటి వ్యాఖ్యలు పునరావృత్తం అయితే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, మూకర ప్రసాదు, నారపోగు వెంకటేశ్వర్లు,అన్నెం కోటిరెడ్డి, బానోతు బాలాజీ నాయక, వడ్డే రామారావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, బొడ్డు వెంకటేశ్వరరావు, వేమిశెట్టి నాగన్న, కేతేపల్లి భాస్కరరావు, పోలా నాగేశ్వరరావు, కటికి కిరణ్ కుమార్, మారెళ్ళ మల్లికార్జునరావు, అనుమోలు కృష్ణ, ఎర్రి కృష్ణారావు, బండి బాలసౌరి నరుకుల్ల శ్రీనివాసరావు, వెంకట్రామిరెడ్డి, గొడుగునూరి శ్రీనివాసరెడ్డి, మస్కట్ల బాబు ,రావుల గోపి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పాన్ షాపులలో పోలీసుల తనిఖీలు :

**గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను నియత్రించడంలో భాగంగానే పాన్ షాపులలో ఆకస్మిక తనిఖీలు : ఎస్పీ రోహిత్ రాజు...**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి 6 /అక్షరం న్యూస్ :

జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాన్ షాపులలో ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు మంగళవారం ఆకస్మిక దాడులను నిర్వహించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసమే పాన్ షాపులపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పోలీస్ అధికారులకు ఆదేశించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇకపై కూడా ఇలాంటి ఆకస్మిక దాడులు కొనసాగుతాయని తెలిపారు. పాన్ షాప్ యజమానులు గానీ, మరే ఇతర వ్యక్తులు గానీ నిషేధిత గంజాయి లాంటి మత్తు పదార్థాలను విక్రయించడం, సరఫరా చేయడం లాంటివి చేస్తే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గంజాయికి బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బీసీ సంక్షేమ వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలి :

- **గెజిటెడ్ హెూదా కలిగిన వారిని జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గా నియమించాలి...**
- **రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కమిషనర్ బాల మాయ దేవికి విద్యార్థి సంఘాల" వినతిపత్రం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి 6/అక్షరం న్యూస్ :



జిల్లాలోని బీసీ సంక్షేమ వసతి గృహాల సమస్యల పరిష్కరించాలని, కళాశాల వసతి గృహములకు సొంత భవనాలు నియమించాలని, పెండింగ్లో ఉన్న డైట్ బిల్స్ పూర్తిస్థాయిలో విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ మెస్ చార్జీలు పెంచాలని, గెజిటెడ్ హెూదా కలిగిన వారిని జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గా నియమించాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కమిషనర్ బాల మాయా దేవి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే ఫహీమ్ దాదా , బి ఎస్ ఏ జిల్లా కన్వీనర్ నాగరాజు, పి డి ఎస్ యు రాష్ట్ర నాయకురాలు మంజుల పాల్గొన్నారు

## డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాలను అభినందించిన మంత్రి తుమ్మల



భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ ఫిబ్రవరి.06/అక్షరం న్యూస్బీ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరావు ను ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కేంద్ర మార్కెటింగ్ సహకార సొసైటీ డీసీఎంఎస్ ల నూతనంగా చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. తనను కలిసిన నూతన చైర్మన్ కొత్వాల ను తుమ్మల అభినందించి, బొకే, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, దారా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## "కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్"తో కేంద్రానికి కనువిప్పు కలగాలి

- **కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలపై సకల జనులు కేంద్రంపై తిరగబడాలి**
- **16న జరిగే సమ్మె, బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన విపక్ష పార్టీలు ,ప్రజా సంఘాల జిల్లా నేతలు**



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /ఫిబ్రవరి.06/అక్షరం న్యూస్ : కేంద్రంలోని బిజెపి సర్కార్ అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాపితంగా జరగనున్న కార్మికుల సమ్మె, గ్రామీణ బందును విజయవంతం చేసి కేంద్రానికి కనువిప్పు కలిగించేయాలని విపక్ష పార్టీలు, ప్రజా సంఘాల జిల్లా నేతలు పిలుపునిచ్చారు. సమ్మె, బంద్ ప్రచారంలో భాగంగా మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం "శేషగిరిభవన్"లో జగిరిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగ సీతారాములు, ప్రజాపంథా జిల్లా కెచ్చల రంగారెడ్డి, సిపిఐ ఎమ్మెల్ న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు తుపాకుల నాగేశ్వర్ రావు, టిజెఎస్ జిల్లా నాయకులూ మల్లెల రామనాధం మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వానివి కార్పొరేట్ విధానాలని, దేశ సంపదను, కార్మిలు, రైతుల కష్టార్జితాన్ని అదానీ, అంబానీలాంటి కార్పొరేట్ దిగ్గజాలకు కట్టబెడుతూ దేశాన్ని దివాళా తీయిస్తున్నారని విమర్శించారు. రైతాంగానికి ప్రయోజకనకరంగా వున్నా ఎఫ్సీఐ, సీసీఐ, నాఫెడ్ వంటి సంస్థలను ఎత్తివేసే కుట్రలు చేస్తోందని అన్నారు,. అశాస్త్రీయంగా నిర్ణయించిన కనీస మద్దతు ధరలవల్ల రైతులు ఏటా రూ.4 లక్షల కోట్లు నష్టపోతున్నారని, సరైన పంటల ప్రణాళిక రూపొందించకపోవడం వల్ల రైతులు పెట్టిన పెట్టుబడులు రాక ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి దేశంలో ఏర్పడిందని అన్నారు. అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకు అప్పగించి లక్షలాది మంది ఉద్యోగులను, కార్మికులను రోడ్డుపాలు చేసిందని విమర్శించారు. కార్మిక చట్టాలను పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా మార్చివేస్తోందని అన్నారు. ఇలాంటి పరిస్థితిలో ప్రజలు ఏకమై కేంద్రాన్ని నిలదీసి దేశాన్ని రక్షించుకొవాలని ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 16న జరిగే సమ్మె, బందును విజయవంతం చేయాలని కోరారు. విపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు ఏపూరి బ్రహ్మం, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, కంచర్ల జమలయ్య,జి.నగేష్, కందగట్ల సురేందర్, లిక్కి బాలరాజు, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఫహీమ్, సారంగపాణి, ముద్దా బిక్షం,అమర్లపూడి రాము, జాటోతు కృష్ణ, మోతుకూరి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.




## మహిళల, చిన్నారుల సంరక్షణే పోలీసుల ప్రధాన ధ్యేయం

- **8 జిల్లాల్లో భరోసా కేంద్రాలను వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర డీజిపి రవి గుప్తా**
- **మహిళలకు అండగా భరోసా కేంద్రం ,భరోసా కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు**

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఫిబ్రవరి.06/అక్షరం క్రైమ్ న్యూస్బీ మహిళలు, చిన్నారుల సంరక్షణే పోలీసుల ధ్యేయమని రాష్ట్ర డీజిపి రవిగుప్తా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భరోసా కేంద్రాల ఏర్పాటులో భాగంగా రాష్ట్ర డీజిపి రవిగుప్తా డీజిపి కార్యాలయం నుండి 8 జిల్లాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాలను వర్చ్యువల్ గా ప్రారంభించారు. ప్రధాన కార్యాలయం నుండి జరిగిన ఈ కార్యక్రమంలో ఉమేన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డీజిపి శిఖా గోయల్ , అడిషనల్ డీజిపి సీఐడి మహేష్ భగవత్ ,మల్టీ జోన్-1,2 ఐజీ తరుణ్ జోషి లు పాల్గొన్నారు. లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్ కు వచ్చే వరకూ, పరిహారం ఇప్పించేవరకూ "భరోసా సెంటర్" అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వివరించారు. హత్యాచార కేసులు, పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, న్యాయాధికారి, పోలీసులు న్యాయ సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతోనే 'భరోసా' కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు రాగానే ఎవరి పరిధిలో వారు పనిచేస్తూ సత్వర న్యాయానికి కృషి చేస్తారని పెర్కొన్నారు. వీటితో పాటు ఈ భరోసా సెంటర్లలో బాధితులకు వివిధ రంగాలలో నైపుణ్యతను నేర్పించి, వారిని సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడుతుందన్నారు .అనంతరం భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన లీగల్, మెడికల్ మరియు చిన్నారుల కౌన్సెలింగ్ గదులను, స్టేట్మెంట్ రికార్డు సమావేశ గదులను ఎస్పీ పరిశీలించారు. ముఖ్యంగా మహిళలు ఒకేచోట అన్ని రకాల చట్టపరమైన సేవలను పొందేటందుకు భరోసా కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, షీ టీం ఇంచార్జి ఎస్సై రమాదేవి, ఏ.హెచ్.టీయూ ఎస్సై శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, రాజువర్మ, 2టౌన్ సిఐ రమేష్, ఎస్సైలు నరేష్, సంతోష్, రవి, పురుషోత్తం, జుబేదా, విజయ, విజయకుమారి మరియు భరోసా టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలి :

- **పరేడ్ ను చూస్తే నా శిక్షణ రోజులు గుర్తొస్తున్నాయి..**
- **ఎస్పీ రోహిత్ రాజు...**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి 6/అక్షరం న్యూస్ :

హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు 15 రోజుల పాటు సాగిన జిల్లా అర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లాఎస్పీ రోహిత్ రాజు మంగళవారం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా అర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ రవి ప్లటూన్ కమాండెర్ గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లలో సిబ్బంది అంతా ఉత్సాహంగా పాల్గొన్నారని ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు ఎస్పీ కి వివరించారు. అనంతరం ఎస్పీ మట్లాడుతూ పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు. అద్భుతంగా చేసిన పరేడ్ ను చూస్తే తమ శిక్షణ రోజులు గుర్తొస్తున్నాయని తెలిపారు. అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే అట్టి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియజేశారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. ఈ డీ-మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటుచేసిన అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, ఎస్బీ సిఐ నాగరాజు, అడ్మిన్ ఆర్ఐ రవి, హెూంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా, రాహుల్ ను కలిసిన పొంగులేటి..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 6 /అక్షరం న్యూస్ :/కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ అగ్ర నేత రాహుల్ గాంధీని సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో పాటు కలిసిన తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలంగాణలో నెలకొన్న తాజ రాజకీయ పరిణామాల పై వారితో చర్చించిన సోనియారాహుల్ గాంధీ.

## ఫిబ్రవరి 16న బంద్ ని జయప్రదం చేయండి.వ్యవసాయ కార్మిక సంఘం నేత తాటి



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 6 /అక్షరం న్యూస్ :/

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) ఖమ్మం రూరల్ మండల సమితి సమావేశం ముత్తగూడెం గ్రామంలో మంగళవారం మేళ్లచెరువు వీరబాబు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న జరుగు పారిశ్రామిక గ్రామీణ మరియు ఖమ్మం జిల్లా బంద్ ని జయప్రదం చేయాలని తెలిపారు. బిజెపి మినహాయించి అన్ని జాతీయ రాజకీయ పార్టీలు ప్రాంతీయ రాజకీయ పార్టీలు అన్ని ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు పలికాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో కార్మికులందరూ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పగిళ్ల వీరభద్రం బత్తిన సీతారాములు జిల్లా సమితి సభ్యులు కోట మర్తి సంగయ్య గ్రామ శాఖ కార్యదర్శి బట్టు బాబు బూర దాన్ మోటపోతుల రమేష్ రేగళ్ల నరసయ్య భూక్య శంకర్ కోటమర్తి గురుమూర్తి బూర మనోజ్ భూక్యా లాలు ఇస్లావత్ రాము మేళ్లచెరువు లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 6 /అక్షరం న్యూస్ :/

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. హైదరాబాద్ లోని తన నివాసం నుంచి బయలుదేరి ఉదయం 10 గంటలకు కూసుమంచి మండలం పాలేరు చేరుకుంటారు. అక్కడ చేప పిల్లల పంపిణీ చేపడతారు. ఉదయం 10:30 గంటలకు ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలో నూతన పీ హెచ్ సీ భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం త్వరలో రాబోయే మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే కూడలి జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆరెకోడు తండాకు చేరుకుని గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12:30 గంటలకు వెంకటగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శిస్తారు. అనంతరం ఒంటిగంటకు గుదిమళ్ల గ్రామంలో నూతన పీ హెచ్ సీ భవనాన్ని ప్రారంభిస్తారు.ఆతర్వాత మధ్యాహ్నం రెండు గంటలకు ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయానికి చేరుకుని.. సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు వచ్చి నేరుగా మంత్రిని కలవొచ్చని సమస్యలు వివరించవచ్చని దయాకర్ రెడ్డి సూచించారు.

## విద్యార్థినుల ఆత్మహత్య సంఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**-బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్**



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్):

భువనగిరి పట్టణం లోని ఎస్సీ హాస్టల్ లో ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్య సంఘటనపై సిట్టింగ్ జడ్జి తో పూర్తిస్థాయి లో విచారణ జరిపించాలని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో సిరిసిల్ల జిల్లా కేంద్రం చేనేత విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ సంఘటన జరిగి ఇన్ని రోజులు అవుతున్న హాస్టల్ వార్డెన్ పైన అందులో పని చేస్తున్న ఉద్యోగుల పైన ఇంత వరకూ ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం సిగ్గు చేటని బాధ్యులైన వారిని వెంటనే ఉద్యోగాల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. వసతి గృహాల్లో విద్యార్థులకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హాస్టల్లో అరాచకాలను అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిఘా పెంచాలని అని అన్నారు. విద్యార్థినులు వైష్ణవి, భవ్య ల మృతికి కారణం అయిన ప్రతి ఒక్కరికీ శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని బాధిత విద్యార్థినిల కుటుంబాలకు న్యాయం చేయాలని లేని పక్షం లో న్యాయం జరిగేంత వరకు రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, సందీప్, రుద్రవెని ధనుష్,సంపత్, ఆకాష్, భబ్లు, రాఘవేంద్ర, శివప్రసాద్, స్వామి, భార్గవ్, అఖిల్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంని పరామర్శించిన భూక్యా వీరభద్రం



ఖమ్మం /వైరా ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)

సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి మాజీ యంపీ తమ్మినేని వీరభద్రంని మంగళవారం ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం పరామర్శించి ఆరోగ్య పరమైన విషయాలు అడిగి తెలుసుకున్నారు.

## తాను మృతి చెంది ఇద్దరి అందులకు చూపులు ప్రసాదించిన పరిపాటి వెంకటరెడ్డి



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 06(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన పరిపాటి వెంకటరెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా మృతుడి వెంకటరెడ్డి రెడ్డి కొడుకులు కోడండ్లు ఉమాకర్ రెడ్డి పద్మ దేవేందర్ రెడ్డి కరుణ మృతుడి నేత్రాలను దానం చేయాలని ఆలోచనతో సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మ చారి కి సమాచారం అందించారు ఈ నేపథ్యంలో సదా ఆశయ ఫౌండేషన్ మండల అధ్యక్షులు కొంద్ర వేణు టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో మృతుడు వెంకటరెడ్డి నేత్రాలను సేకరించి హైదరాబాద్ కు పంపించారు తాను చనిపోతూ ఇద్దరి అందులకు సూపులు ప్రసాదించిన మృతుడు వెంకటరెడ్డికి మృతుడి కుటుంబ సభ్యులకు కొడుకులకు కోడండ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు

## వీధి వ్యాపారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన మునిసిపల్ కమిషనర్: జగ్జీవన్





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 6/అక్షరం న్యూస్ : ఎల్లారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ తో కలిసి పట్టణానికి చెందిన వీధి వ్యాపారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారావీధి వ్యాపారులకు ఎటువంటి పూచికత్తు లేకుండా బ్యాంకుల ద్వారా అందిస్తున్న రుణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూ చించారు గతంలో పదివేల రూపాయల రు ణాన్ని తీసుకున్నవారికి20000 రూపాయ లు అలాగే 20వేల రూపాయలరుణాన్ని తీ సుకున్నవారికి 50 వేల రూపాయల రుణాన్ని నెలసరి వాయిదా పై అందించడం జరు గుతుందని తెలిపారు బ్యాంకు నుండితీసు కున్న ఋణాన్ని ప్లాస్టిక్ రహిత వస్తువుల తయారీకి వినియోగించుకోవాలని సూచిం చారు అనంతరం యూనియన్ బ్యాంక్ ఫీ ల్డ్ ఆఫీసర్ అభిషేక్ మాట్లాడుతూ వీధివ్యా పారులు సంవత్సరానికి రూ.20 చెల్లించి ఇన్సూరెన్స్ చేసుకున్నట్లయితే ప్రమాదవశా త్తు ఎటువంటి యాక్సిడెంటల్ ఘటన చోటు చేసుకున్నా దానికి ఇన్సూరెన్స్ వర్తి స్తుందని అలాగే సంవత్సరానికి429 రూపాయలు చెల్లించి ఇన్సూరెన్స్ చేసుకున్నట్ల యితే సహజ మరణం సంభవించినా దానికి ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందినవీధి వ్యాపారులుమెప్మా సిబ్బంది మున్సిపల్ సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగ హక్కుల గురించి తెలుసుకోవాలి..

**నేషనల్ మైనారిటీ ఉపాధ్యక్షులుగా మురళీ మోజేష్ కు సన్మానం...**




ఖమ్మం/ తల్లాడ కల్లూరు ఫిబ్రవరి 6 అక్షరంన్యూస్)

ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ నేషనల్ మైనారిటీ ఉపాధ్యక్షులుగా ఖమ్మం జిల్లా కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన తాటి మురళీ మోజేష్ ఎన్నికయ్యారు. ప్రకాశంజిల్లా పుల్లాలచెరువు మండలం మర్రివేముల గ్రామంలో మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తెలుగు క్రైస్తవ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు, ఆల్ ఇండియా కౌన్సిలర్ హ్యూమన్ రైట్స్ నేషనల్ మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ పిడుగు విజయకుమార్, జాతీయ చైర్మన్ డాక్టర్ పి. సురేష్, ఉమెన్స్ నేషనల్ చైర్మన్ డాక్టర్ పి లోమినా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని హక్కుల గురించి అందరూ తెలుసుకోవాలన్నారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం గొప్పదని, వాటి గురించి క్షుణ్ణంగా వివరించారు. నూతన ఉపాధ్యక్షులు మురళి మోజేష్ మాట్లాడుతూ పెద్దలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ విజయ్ కుమార్, కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మోజేషును శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన ఐఎన్టియుసి

**ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం కోల్ బెల్ట్ వ్యాప్తంగా బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమాలు.**



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 6/అక్షరం న్యూస్:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పరుష పదాలతో చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దూషించి నందుకు నిరసనగా మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను ఐ ఎన్ టి సి శ్రేణులు దగ్ధం చేశారు. సింగరేణి వ్యాప్తంగా బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం,నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని,యూనియన్ సెక్రటరీ జనరల్ టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి బి.జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఐ ఎన్ టి యు సి ఆర్ జి-1 బ్రాంచ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ సదానందం ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్న తీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేట్లు ఉందని కేటీఆర్,హరీష్ రావులతో పాటు బాల్కసుమన్ కూడా సంస్కార హీనంగా మాట్లాడుతున్నారని బాల్కసుమన్ కు సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేసే అర్హత లేదని. బీఆర్ఎస్ నాయకుల తీరు ప్రజలు అసహ్యంచుకు నేట్లు ఉందని,బాల్కసుమన్ లాంటి నాయకులు మాట్లాడే బాష తీరు మారకపోతే ప్రజలు తగిన బుద్ధి చెపుతారని ఇప్పటికైనా పద్ధతులు మార్చుకొని ప్రజాస్వామ్య బద్దంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్,మహేష్ బాబు,సాగర్, జగన్మోహన్, వెంకటేశ్వర్లు, రాజయ్య, మనోహర్,శ్రీనివాస్ రవి,కుమార్,బాపు,నరసింహ స్వామీ,ప్రవీణ్,రాజ్ కుమార్ తదితులున్నారు.

## తక్షణమే రేవంత్ రెడ్డి కి క్షమాపనలు చెప్పాలి


**మైలారం ప్రదీప్ కుమార్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 06/ అక్షరం న్యూస్ : బాల్క సుమన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకుడు బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకుడు బాల్క సుమన్ చేసిన వ్యాక్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. కేవలం కేసిఆర్, కేటిఆర్ మెప్పు పొందడం కోసం నీచమైన వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గుడ్డలు ఊడదీసి కొడతారని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది. తక్షణమే రేవంత్ రెడ్డి కి క్షమాపనలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నాము. ఉద్యమం పేరు చెప్పి కోట్లాది రూపాయల ఆస్తులు సంపాదించిన బాల్క సుమన్ పాపాల చిట్టా తొందర్లోనే బయటికి వస్తుందని,అది వచ్చిన వెంటనే ఊచలు లెక్కపెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలుసుకోవాలని అన్నారు. ఇంకోసారి మా నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తగిన మూలం చెల్లించుకోవాల్సిన వస్తుందన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని చెప్పుతో కొడతానని దుర్భాషలాడిన బాల్క సుమన్ పై ఫిర్యాదు...

**చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వన్ టౌన్ సిఐ కి ఫిర్యాదు చేసిన ఎన్ ఎస్ యు ఐ.**




**గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి ఫిబ్రవరి 6 అక్షరం న్యూస్:**

గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని చెప్పుతో కొడతానని దుర్బసలాడి అవమానించిన మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు మంగళవారం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రమోదరావు కి రామగుండం కార్పొరేషన్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు దాసరి విజయ్ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గుడికందుల రవి,నేరెళ్ల రమేష్, జన్ను మహేష్,నంది వెంకటేష్,కాసు శ్రీకాంత్ యాదవ్, రాహుల్,సాయి,కోట శ్రీకాంత్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ ను వెంటనే అరెస్ట్ చేయాలి కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 06/ అక్షరం న్యూస్ :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు నెలల లోనే ప్రజల ఆదరభిమానాలను చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బాల్కసుమన్ కు సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శలు చేసే అర్హత లేదన్నారు. బాల్క సుమన్ బేషరతుగా క్షమాపణ లు చెప్పాలని డిమాండు చేశారు. బాల్క సుమన్ లాంటి నాయకులు మాట్లాడే బాష తీరు మారకపోతే ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు.

## రాష్ట్ర సబ్ జానియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ టి షర్ట్స్ ఆవిష్కరించిన జీఎం షలేము రాజు ...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ నిర్వహణ లో ఈ నెల పదవ తేదీ రుద్రంపూర్ లొని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం లో కొత్తగుడెం ఏరియా సింగరేణి కాలేరీస్ కంపెనీ వారి సహకారం తో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర సబ్ జానియర్ అథ్లెటిక్ చంపియన్షిప్ టి షర్ట్స్ ను కొత్తగుడెం ఏరియా జిమ్ శ్రీ ఎం.శాలేం రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ..ఈ చంపియన్షిప్ కు 33 జిల్లా ల నుండి షుమారు 1000 మంది అథ్లెట్లు పాల్గుటారని వారికి సిఈఆర్ క్లబ్ మరియు కమ్యూనిటీ హాల్ బస ఏర్పాటు చేసున్నామని ,అలాగే 400 మీటర్ల అథ్లెటిక్ ట్రక్ ను ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం లో పోటీలకు అనువుగా తీర్చిదిదుతున్నామని ,ఈ పోటీల నిర్వహణ ద్వారా కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ లో కార్మికులు,వారి పిల్లలు క్రీడల వైపు మొగ్గ చూపుతారని తెలిపారు .ఈ కార్యక్రమము లో స్టాఫ్ ఆఫిసర్ %శీ% జిమ్ శ్రీ కోటిరెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె .మహిధర్ ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి రాసపల్లి రాజెందర్ ప్రసాద ,జిల్లా అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ అసోసియేషన్ మెంబర్లు ప్రదీప్ కుమార ,ప్రవీణ్ పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన 65 మందికి జరిమానా విధించిన న్యాయస్థానం..


- **నగరంలో పకడ్బందిగా సిటీ పోలీస్ యాక్ట్ అమలు..**
- **అర్ధరాత్రి వరకు అకారణంగా రోడ్లపై తిరుగుతూ న్యూసెన్స్ చేసిన చర్యలు**
- **రాత్రి 11 గంటల లోపు దుకాణాలు మూసివేయాలి..**
- **ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ**

ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)

నగరంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడ్డ 65 మందికి సెకండ్ క్లాస్ స్పెషల్ మేజిస్ట్రేట్ గారు 200 నుండి 1000/- రూపాయల వరకు జరిమానా విధించారని ఖమ్మం టౌన్ ఏసీపి హరికృష్ణ తెలిపారు. నగరంలో బహిరంగ మద్యపానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, బర్త్ డేల పేరుతో నడి రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించేవారిపై ప్రత్యేక దృష్టి సారించి సిటీ పోలీస్ యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అలాంటి వ్యక్తులకు జరిమానా, జైలు శిక్ష కూడా పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు అయిన వ్యక్తులకు తదుపరి రోజునే ఉదయం 7:30 గంటల నుండి 8:30 వరకు న్యాయస్థానంలో. గౌరవ న్యాయమూర్తి ఎదుట ప్రవేశ పెట్టాడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాత్రి 11 గంటల లోపు ఖచ్చితంగా దుకాణాలు మూసివేయాలని లేకుంటే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## హుస్సేన్ బీని పరామర్శించిన కాంగ్రెస్ నేత..

**ఆర్థిక సాయం అందించిన పరికపల్లి**



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)**

కొణిజర్ల మండలం పెద్దమునగాల గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ బీ అనారోగ్యంతో బాధపడుతున్న విషయము తెలుసుకొని ఆమెను పరామర్శించి, కొంత ఆర్థిక సహాయం జిల్లా కాంగ్రెస్ నేత మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... పదవికి రాజీనామా కానీ ప్రజా సేవకు కాదని గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన ఎవరు కూడా అధైర్య పడవద్దని అండగా ఉంటానని హామీనిచ్చారు. పదవి వున్న లేకున్నా ప్రజల్లోనే వుంటానని ప్రజలతోనే నా జీవితమని గ్రామ ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలా శ్రీనివాస్, దాసరి వీరబాబు, చింతల నాగేశ్వరావు, మరికంటి వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, చందు తదితరులున్నారు.

# సిఐ, ఎస్ఐలను అభినందించిన ఏసిపి రెహమాన్, రివార్డు అందజేత...

- ఐదుగురు దొంగలు అరెస్ట్
- పరారీలో మరో నిందితుడు,
- బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్న పోలీసులు..
- టాటా సుమోతో పాటు రెండు సెల్ ఫోన్లు సిజ్





ఖమ్మం/వైరా ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా వైరా ఆర్టీసీ బస్టాండ్ లో కారులో లిఫ్ట్ ఇస్తామని చెప్పి మూడు బిళ్ళల ఆట పేరుతో వృద్ధ దంపతుల వద్ద రూ.1.25 లక్షల సొత్తును చోరీ చేసి పరారైన ఐదుగురు దొంగలను వైరా పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ఈ చోరీకి పాల్పడిన వారిలో మరో దొంగ పరారీలో ఉన్నాడు. వైరా పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురం క్రాస్ రోడ్డు వద్ద టాటా సుమో వాహనంలో ప్రయాణిస్తున్న ఐదుగురు దొంగలను పోలీసులు పట్టుకున్నారు. వైరాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైరా ఏసిపి రెహమాన్ చోరీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన బండారి ఏడుకొండలు, బండారి నాగేశ్వరరావు, బండారి అచ్చన్న, బండారి తిరుపతిరావు, సత్తెనపల్లి గ్రామానికి చెందిన బిట్రా హనుమంతరావు, లావుడియా శ్రీనివాసరావు నాయక్ ఈ చోరీకి పాల్పడ్డారు. వీరిలో బండారి తిరుపతిరావు పరారీలో ఉండగా మిగిలిన ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వీరంతా ఒక బృందంగా ఏర్పడి దొంగతనాలు, దోపిడీలు, మోసాలకు పాల్పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దొంగతనాలు చేసి పోలీసులకు దొరికిపోతున్నామని తెలంగాణ రాష్ట్రంలో దొంగతనం చేయాలని ఈ దొంగలు నిర్ణయించుకున్నారు. తెలంగాణలో చోరీ చేసేందుకు సత్తెనపల్లిలో శ్రీ ఉమామహేశ్వర

ఆటో కన్సల్టెన్సీలో ఏపీ 07 టీవీ 1659 నెంబర్ గల టాటా సుమో వాహనాన్ని కొనుగోలు చేశారు. ఈ వాహనంలో ఆరుగురు దొంగలు ఈనెల 2 తేదీన మధ్యాహ్నం 2.30 గంటలకు వైరా బస్టాండ్ కు వచ్చారు. వైరా బస్టాండ్ లో పాపకొల్లు గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు వాంకుడోత్ కేతా నాయక్, బాలి లను చూశారు. బాలి మెడలో బంగారుపు గొలుసు ఉండటాన్ని గమనించి ఆ వృద్ధ దంపతులను ట్రాప్ చేశారు. బస్సు కోసం ఫ్లాట్ ఫామ్ పై ఎదురుచూస్తున్న ఆ దంపతులు వద్దకు దొంగలు బండారి ఏడుకొండలు, లావుడియా శ్రీనివాసరావు నాయక్ వెళ్లి వారితో మాటలు కలిపారు. తాము కారులో కొత్తగూడెం వెళు ెన్ా ్ వ ం ని జూలూరుపాడు లో వి ం వ ం ్మ లి ్న దింపుతామని వృద్ధ దంపతులను బస్టాండ్ బయటికి తీసుకువచ్చి అప్పటికే సిద్ధంగా ఉంచిన టాటా సుమో వాహనంలో ఎక్కించారు. ఆ వృద్ధ దంపతులను కారు మధ్య సీటులో కూర్చోబెట్టారు. అనంతరం కారు ప్రయాణం చేస్తుండగానే ముందు రెండు సీట్ల మధ్య ఓ చెక్కను ఏర్పాటు చేసి దొంగలు మూడు బిళ్ళల ఆటను మొదలుపెట్టారు. ముందుగా కేతా నాయక్ తో 50 రూపాయలు ఆటలో పెట్టించి రెండు రెట్లు డబ్బులు వచ్చాయని అతని నమ్మించారు. ఆ తర్వాత వృద్ధుడితో 5000 రూపాయలు ఆటలో పెట్టించారు. 5000 ఆటలో పోయాయని వృద్ధుడికి తెలిపారు. అనంతరం కేతా నాయక్ భార్య బాలి మెడలోని బంగారు గొలుసును ఆటలో పెట్టాలని దుండగులు ఒత్తిడి చేశారు. దీంతో కేత నాయక్ తన భార్య మెడలో ఉన్న బంగారు గొలుసును తీయించి ఆటలో పెట్టాడు. వెంటనే ఆట వేసి ఈ ఆటలో నువ్వు ఓడిపోయామని చెప్పి బంగారపు గొలుసును కూడా తీసుకున్నారు. కారు తల్లాడ నుంచి సత్తుపల్లి వైపు వెళ్ళటాన్ని వృద్ధ దంపతులు గమనించి జూలూరుపాడు వెళ్ళేది ఇటు కాదని గొడవకు దిగారు. దీంతో దొంగలు ఆ వృద్ధ దంపతులను అరిస్తే మిమ్మల్ని కొట్టి చంపుతామని బెదిరించి తల్లాడ లోని సత్తుపల్లి రోడ్లో కారు నుంచి బయటికి నెట్టి వేశారు. బంగారపు గొలుసును విక్రయించి ఎవరి వాటాను వారు తీసుకోవాలని దొంగలు భావించారు. అందులో భాగంగా మంగళవారం తెలంగాణలో మరో దొంగతనం చేసి గతంలో చోరీ చేసిన బంగారు గొలుసును అమ్ముకుందామని ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ వస్తుండగా విశ్వసనీయ సమాచారంతో టాటా సుమో లో ప్రయాణిస్తున్న ఐదుగురు దొంగలను చింతకాని మండలం జగన్నాధపురం క్రాస్ రోడ్డు వద్ద వైరా సీఐ ఎన్.సాగర్, వైరా తల్లాడ ఎస్ఐలు మేడా ప్రసాద్, బి.కొండలరావు పోలీస్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. దొంగల వద్ద నుంచి మూడు తులాల బంగారపు గొలుసు, మూడు ముక్కల ఆట ఆడే మూడు బిళ్ళలు, రెండు సెల్ ఫోన్లు, టాటా సుమో వాహనం ను పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. పరారీలో ఉన్న బండారి తిరుపతిరావు కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ చోరీ ను ఛేదించేందుకు మూడు రోజులు నిద్రాహారాలు మాని కష్టపడిన వైరా సీఐ ఎన్.సాగర్, వైరా, తల్లాడ ఎస్ఐ లు మేడా ప్రసాద్, బి.కొండలరావు లను ఏసీపీ యం.ఏ రెహమాన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కేసును చేదించిన వైరా, తల్లాడ ఎస్ఐలతో పాటు పోలీసు సిబ్బందికి ఏసీపీ రివార్డులు అందజేశారు. ఈ విలేకరుల సమావేశంలో వైరా తల్లాడ ఎస్ఐలు మేడా ప్రసాద్, బి. కొండలరావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అమర కళాకారుడు'జాకబ్'సేవలు చిరస్మరణీయం



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 6/అక్షరం న్యూస్:

అమర కళాకారుడు కామ్రేడ్ జాకబ్ సేవలు చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు. మంగళవారం జరిగిన అమర కళాకారుడు కామ్రేడ్ జాకబ్ 3వ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన సంస్మరణ కార్యక్రమంలో జాకబ్ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సిపిఐ, ఏఐటియుసి, ప్రజాసంఘాల నాయకులు.అనంతరం జాకబ్ ప్రజలకు,కార్మిక వర్గానికి,సింగరేణి సంస్థ కు చేసిన సేవలను కొనియాడుతూ మాట్లాడారు.ఈ సంస్మరణ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్,కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ ఆరెల్లి పోషం,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ గోసిక మోహన్,తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ కన్నం లక్ష్మి నారాయణ,సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే.కనకరాజు,అరసం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ వేల్పుల నారాయణ,జాతీయ మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు కామ్రేడ్ మడికొండ ఓదెమ్మ, తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఇనుముల రాజమౌళి, ఎం.ఎ.గౌస్ లు ఉన్నారు.అదేవిధంగా జాకబ్ మిత్రులు మేజిక్ రాజా,సీనియర్ పాత్రికేయులు వంశీ,రజబ్ అలీ, జాకబ్ గురించి తమ సందేశాన్ని ఇచ్చారు.ప్రజానాట్య మండలి కళాకారులు చైతన్య గేయాలు ఆలపించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ,ఏఐటియుసి, ప్రజానాట్యమండలి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్‌కు వచ్చిన కేసీఆర్

- అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారి
- అసెంబ్లీ సమావేశాలకు కెసిఆర్ హాజరవుతారు



హైదరాబాద్,ఫిబ్రవరి 6/అక్షరం న్యూస్:

అసెంబ్లీ ఎన్నికల తరువాత తొలిసారి తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత కేసీఆర్ తన నివాసంలో కిందపడటంతో ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యులు కేసీఆర్ కు పరీక్షలు నిర్వహించి తుంటి సర్జరీ చేశారు. తుంటి సర్జరీ అనంతరం కేసీఆర్ ఇటీవల కోలుకున్నారు. దీంతో ఈనెల 2న అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తరువాత పార్లమెంటరీ సమీక్షా సమావేశాల్లో కేసీఆర్ తరచూ పాల్గొంటున్నారు. కేసీఆర్ తెలంగాణ భవన్ కు వస్తున్నారని తెలుసుకున్న పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తెలంగాణ భవన్ వద్దకు చేరుకున్నారు. కేసీఆర్ సీఎం.. కేసీఆర్ సీఎం అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మహిళా నేతలు ఆయనకు తిలకం దిద్దారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి హాజరవుతారని, ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ పార్టీని నిలదీస్తారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. కేసీఆర్ సెకండ్ ఇన్నింగ్స్ మీరే చూస్తారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఉద్యమ నాయకుడు, ప్రజానాయకుడు, రానేరాదన్న తెలంగాణను 14ఏళ్లు పోరాడి సాధించిన నేత కేసీఆర్ అని హరీష్ రావు అన్నారు. తెలంగాణ సంక్షేమం కోసం, ప్రజల అభివృద్ధికోసం అలుపెరగని పోరాటం చేస్తారు, రాబోయే రోజుల్లో మీరే చూస్తారు అంటూ హరీష్ రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంకు ప్రజల కష్టాలు పట్టడం లేదు.. ప్రజలకు కష్టాలు పెరగడమే కాంగ్రెస్ ప్రభుత్వంతో వచ్చిన మార్పు అంటూ హరీష్ రావు ఎద్దేవా చేశారు.

# క్యాతనపల్లి చైర్మన్,వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసం కోరం లేకనే వీగిపోయింది




మంచిర్యాల ఆర్డీవో వాడాల రాములు ప్రకటన

మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,ఫిబ్రవరి6, (అక్షరం న్యూస్):మంచిర్యాల జిల్లా కేంద్రంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జంగం కళ వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి లపై బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం కోరం లేక వీగి పోయింది.ఆ క్రమంలో చూస్తే.. పట్టణ మున్సిపాలిటీ ఆఫీసులో మంగళవారం ఉదయం 11.00 గం,లకు చైర్మన్ జంగం కళ, మద్యాహ్నం 12.30 గంటలకు వైస్ చైర్ పర్సన్ ఎర్రం విద్యా సాగర్ రెడ్డిపై ఉంచిన అవిశ్వాస తీర్మాణ సమావేశంను మంచిర్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రిసైడింగ్ ఆఫీసర్ వాడాల రాములు ప్రారంబించారు. ఆ సమావేశంలో ముందుగా ఆరుగురు కౌన్సిలర్లు హాజరైనారు.ఆ సమావేశానికి 15 కౌన్సిలర్లు అవసరమైన కోరము లేకుండా అయ్యింది. దాంతో, అవిశ్వాస తీర్మాణ సమావేశమును తిరిగి ఇదే రోజున సమయం మధ్యాహ్నం 2.00 గంటలకు చైర్ పర్సన్ పై 02.30 గంటలకు వైస్ చైర్ పర్సన్ పై అవిశ్వాసం ఏర్పాటు చేశారు.ఆ నేపథ్యంలోనే పురపాలక సంఘం ఆఫీసులో నోటీసును కూడా అధికారులు ప్రచురించారు.కాగా క్యాతనపల్లి కౌన్సిల్ సభ్యులు (22) మంది,ఎక్స్ అఫీషియ సభ్యులు (౦-) మొత్తం కలుపుకొని సభ్యుల సంఖ్య (22).జి.ఒ.ఎమ్.ఎస్. నెం 835, తేదీ :3.12.2008లోని రూల్ 10(3) ప్రకారం మొత్తం సభ్యులలో 2/3 వంతు అనగా (15) మంది సభ్యులు అవసరంగా ఉంటుంది. ముఖ్యంగా ఆరోజు మధ్యాహ్నం 2.00 గంటలకు అలాగే 2.30 గంటలకు అవిశ్వాస తీర్మానం సమావేశంను అధికారులు తిరిగి ప్రారంభించారు.ఆ సమావేశంలో 13మంది కౌన్సిలర్లు మాత్రమే హాజరైనారు.దాంతో ఆ సమావేశానికి కావాల్సిన కోరం(15) మంది సభ్యులు లేనందున సంబంధిత అవిశ్వాస తీర్మానం ఓటింగ్ జరగలేధు.ఆ తరుణంలో రూల్ 10(3) ప్రకారం చైర్ పర్సన్-వైస్ చైర్ పర్సన్ ల పై ప్రవేశ పెట్టబడిన అవిశ్వాస తీర్మాణము కోరం లేక వీగి పోవడం జరిగిందని ఆర్డిఓ అధికారికంగా ప్రకటించారు.ఆ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ జి.వెంకటనారాయణ,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

### అవిశ్వాస తీర్మానం వీగిపోవడంతో టపాకాయలు పేల్చి కాంగ్రెస్ సంబరాలు

క్యాతనపల్లి మున్సిపాలిటీలో బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు చైర్మన్,వైస్ చైర్మన్ లపై పెట్టిన అవిశ్వాసం మంగళవారం వీగిపోయింది.ఆ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన చైర్మన్ జంగం కళ,వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిలర్లు పుల్లూరి సుధాకర్,పొలం సత్యం,పనస రాజు,స్రవంతి సత్యనారాయణ,ఎర్రబెల్లి ప్రేమలత రాజేష్,తిరుమల,బింగి శివాని శివ కిరణ్ లు కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పల్లె రాజు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నీల శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య,మాజీ ఎంపీపీ మహంకాళి శ్రీనివాస్,పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బాణాసంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఆ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జంగం కళ,వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, కౌన్సిలర్లు మాట్లాడుతూ..చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.కాగా ఎమ్మెల్యే ఆదేశానుసారం మున్సిపాలిటీలోని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అయితే వాళ్లకు సహకరించిన కాంగ్రెస్ నాయకులు పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి,మాజీ ఎంపీటీసీ పుల్లూరు కళ్యాణ్,అబ్దుల్ అజీజ్,సంఘ బుచ్చయ్య,ఇతర నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఆ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్ల రమేష్,ముటికే రవి యాదవ్,మేకల రమేష్ యాదవ్ పాల్గొన్నారు.



## 11న జరిగే బైక్ ర్యాలీని జయప్రదం చేయండి



**జ్యోతి నగర్ ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం కై 11న. ఐ ఎఫ్ టి యు ఏ ఐ కె ఎం ఎస్ –ల ఆధ్వర్యంలో జరిగే బైక్ ర్యాలీ లో అధిక సంఖ్యలో కార్మికులు రైతులు ప్రజలు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ ఎన్టిపిసి ఐఎఫ్టియు కార్యాలయంలో ఐఎఫ్టియుఎంఎస్ సంఘాల ముఖ్యుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో(ఇఫ్టు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ కృష్ణ, పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్, జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చారని రైతు చట్టాలను ఉపసంహరించుకోవాలని 13 నెలలు పాటు రైతులు ఉద్యమం చేపట్టారన్నారు. అలాగే ఎన్నో ఏళ్ల నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మార్చే విధంగా ఈ ప్రభుత్వ విధానాలు కొనసాగుతున్నాయన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల 11న బైకు ర్యాలీ మండల కేంద్రం నుండి ప్రారంభమై రామగుండం ఎంపీటీసీ గోదావరిఖని ఎనిమిదవ కాలనీ సెంటర్ నరికాలని వరకు జరుగుతుంది ఈ ర్యాలీలో వర్గాల ప్రజలకు కార్మికులకు,రైతులు ఈ బైక్ ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అధ్యక్షులు ఈ నరేష్,ఆర్ రాయమల్లు, టీ నర్సయ్య,భూమయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## 16న సమ్మె విజయవంతం చేయాలని సిఐటియు వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**జ్యోతి నగర్ ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** కేంద్ర జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన ఫిబ్రవరి 16, సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద జేఏసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వివిధ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక,ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని నాయకులు విమర్శించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కాలరాస్తూ, 44 చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కర్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేశారని, వికాస్ భారత్ తో దేశం వెలిగిపోతుందని చెప్పుకునే ప్రభుత్వ పెద్దలకు అసంఘటిత రంగ కార్మిక కుటుంబాల దుర్భల జీవితాలు కళ్లకు కనిపించడం లేదని దుయ్యబట్టారు. దేశంలోని అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించి జీవో విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16, 2024 న జరగబోయే దేశవ్యాప్త సమ్మెను అన్ని వర్గాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాంసాని శంకర్, దండ రాఘవరెడ్డి, ఐఎఫ్టియు చిలుక శంకర్, బుచ్చన్న, బీఆర్ఎస్ కెవి ఈ భూమయ్య, టివిఎస్టియుసి ఏ శ్రీనివాస్, గోదావరి యూనియన్ ఆర్ రాజ మల్లయ్య, ఐఎఫ్టియు నాగభూషణం, ఏఐటియుసి ఆర్ లక్ష్మణ్, నాయకులు కే రాజకుమార్, మల్లేష్, శ్రీనివాస్, భాస్కర్, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్.బి.యస్.కే, వైద్యులచే విద్యార్థులకు రక్త పరీక్షలు





**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 06(అక్షరం న్యూస్ ):** మంగళవారం వదిన మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల మరియు మోడల్ స్కూల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ వైద్య సిబ్బంది అనీమియా ముక్త్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ పాఠశాల మరియు మోడల్ స్కూల్లో 8,9,10 తరగతుల విద్యార్థులలో రక్తహీనతను గమనించి హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించారు ఇందులో రక్త హీనత గల విద్యార్థులకు తగు సూచనలతో పాటు సరైన పౌష్టికాహారం తీసుకోవడం రక్తహీనత బారిన పడకుండా ఆకుకూరలు, పండ్లు, తీసుకోవాలని రక్త హీనత నివారణ గురించి అవగాహన కల్పిస్తూ చికిత్స లో భాగంగా ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.యస్.కే. వైద్యాధికారులు డాక్టర్.చక్రధర్, డాక్టర్.సృజన, ఏఎన్ఎం అనూష,ఫార్మాసిస్ట్ అఫ్సాన, మరియు ఎస్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎండి జావేద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## లక్ష్మీపురం అర్బన్ హెల్త్ సెంటర్లో లయన్స్ క్లబ్ అన్నదానం

**జ్యోతి నగర్ ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ మండ వెంకటరమణారెడ్డి రజిత రెడ్డి బెన్ని గోపాల్ త్రివేది అన్నపూర్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎఫ్సీఐ సమీపంలోని లక్ష్మీపురం అర్బన్ హెల్త్ సెంటర్లో మంగళవారం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోదావరిఖని లయన్స్ క్లబ్ స్ఫూర్తి అధ్యక్షులు సందినేని గోపాలరావు, రామగుండం లైన్స్ క్లబ్ రీజియన్ సెక్రెటరీ మనోజ్ కుమార్ అగ్రవాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు సుమారు 200 మందికి అన్నదానం చేశారు రామగుండం లయన్స్ క్లబ్ వీల్స్ ఆన్ మీల్స్ వాహనంపై ఈ కార్యక్రమం నిర్వహించారు. రామగుండం లయన్స్ క్లబ్ ప్రతినిధి బంక రామస్వామి మీల్స్ ఆన్ వీల్స్ కు కోఆర్డినేటర్ గా వ్యవహరించారు




# గృహజ్యోతిపై విద్యుత్ శాఖ పరిశీలన..

**- రీడింగ్ మిషన్‌లో డాటా ఎంట్రీ..**
**- గృహ జ్యోతిపై ప్రజల్లో ఆందోళన**



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చబోయే 6 గ్యారంటీలో ఒకటైన గృహ జ్యోతి పథకంపై భీమదేవరపల్లి మండలంలో విద్యుత్ శాఖ అధికారుల పరిశీలన మొదలైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నారు. అందులో భాగంగా ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. భీమదేవరపల్లి మండలంలో ప్రజా పాలన ద్వారా 16384 దరఖాస్తులు రాగా, అందులో గృహజ్యోతి పథకానికి సుమారు 12000 వరకు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కాగా గృహజ్యోతి పథకంపై ప్రజల్లో అనేక సందేహాలు నెలకొని ఉన్నాయి. పెండింగ్ బిల్లులు ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుందా..? అద్దె ఇంట్లో ఉండే వారి పరిస్థితి ఏంటి..? ఒక ఇంటి నెంబర్ పై ఎన్ని సర్వీసులకు ఈ పథకం వర్తిస్తుంది..? అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు విద్యుత్ శాఖ అధికారులు రీడింగ్ మిషన్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అప్లికేషన్ లో మీటర్ రీడర్ ప్రతి సర్వీస్ వద్దకు వెళ్లి వినియోగదారుల ఆధార్ నెంబర్, రేషన్ కార్డు నెంబర్, ఫోన్ నెంబర్ ఎంట్రీ నమోదు చేస్తున్నారు.

రీడింగ్ మిషన్ లో పూర్తిస్థాయిలో ఎంట్రీ నమోదు చేయడంలో విద్యుత్ అధికారులు నిమగ్నమై ఉన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రజా పాలన డేటాను పరిశీలిస్తున్నారు. కాగా మండలంలోని వివిధ గ్రామాల సోషల్ మీడియాలో గృహజ్యోతి పథకానికి సంబంధించి జోరుగా చర్చ నడుస్తుంది. ఇదిలా ఉండగా ఈనెల 15 లోపు గృహ జ్యోతి లబ్ధిదారుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు వివరాల సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు గృహ జ్యోతిపై మరో వారం రోజుల్లో పూర్తిస్థాయిలో విధి విధానాలు వెలువడనున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

# కేసిఆర్ బానిసత్వంలో ఉన్న బాల్క సుమన్ ఒళ్ళు దగ్గర పెట్టుకో..

**- అధికారం పోవడంతో దిగజారిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం**
**- చెన్నూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వివేక్**



**మంచిర్యాలబ్యూరో,ఫిబ్రవరి6,(అక్షరం న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ బానిసత్వంలో ఒక చిన్న వ్యక్తిగా ఉంటున్న బాల్క సుమన్ ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తీవ్రంగా ధ్వజమెత్తారు. ఆ క్రమంలో చూస్తే..మంచిర్యాల పట్టణంలోని హైటెక్ సిటీలో గల ఎమ్మెల్యే ఇంట్లో మంగళవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అసభ్య పదజాలం తో మాట్లాడిన విధానాలను ఆయన ఆరోజు తీవ్రంగా ఖండించారు. బాల్కసుమన్ చూపెట్టిన చెప్పు కెసిఆర్కే వర్తిస్తుందని ఆ చెప్పు కెసిఆర్కే చూపెట్టినట్లు ప్రకటించారు. బిఆర్ఎస్ అధికార సమయంలో పోలీసులను వాడుకొని ఏ ఒక్కరిని కూడా కెసిఆర్ ఆయన దగ్గరికి రప్పించిన రోజులు అసలు ఒక్కటి కూడా లేవని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు నెలల గడవకముందే అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు ప్రజలిచ్చిన తీర్పును గౌరవించట్లేదని తెలిపారు. బిఆర్ఎస్ అధికార సమయంలో స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను కూడా కెసిఆర్ అవమానించినట్లు గుర్తు చేశారు. అధికారం కోల్పోయిన కూడా అనేక విధాలుగా చెడు రకాలుగా ప్రవర్తిస్తున్న బిఆర్ఎస్అవినీతి ఇంకా ఎమ్మెల్యేలుపై ప్రజలందరూ చీ..చీ.. కొడుతున్నట్లు అసహ్యించుకోవడం కూడా జరుగుతుందని వివరించారు. బాల్క సుమన్ ఒక రాజకీయ నాయకుడిగా మాట్లాడకుండా మరొకలా మాట్లాడుతూ ఉండడం చేత ఆయన ప్రవర్తన తీరును ఎండగడుతూ జిల్లావ్యాప్తంగా బాల్క సుమన్ దిష్టిబొమ్మలను దగ్ధం చేయడంతో పాటు రాస్తారోకోలు పెద్ద ఎత్తున చేపట్టినట్లు స్పష్టం చేశారు. రాబోయే ఎంపీ పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా గెలుచుకోదని ప్రస్తుతం ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రులు ఎంపీలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు ఇచ్చే తీర్పును గౌరవించాలని బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన అవినీతిపై తప్పకుండా విచారణలు చేసి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు.

# తెలంగాణ పచ్చి వ్యతిరేకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 6/అక్షరం న్యూస్:** తెలంగాణ పచ్చి వ్యతిరేకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పెద్దపెల్లి జిల్లా ఎన్టిపిసి లక్ష్మీనరసింహ గార్డెన్ లో రామగుండం నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు కోరుకంటి. చందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగాహాజరైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ హజరైయ్యారు. ఈ సందర్భంగా మాజీమంత్రి మాట్లాడుతూ తెలంగాణకు పచ్చి వ్యతిరేకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై దాడులకు పాల్పడితే సహించేది లేదని మా నాయకుడు కేసీఆర్ ను ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదని అన్నారు. అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన మంత్రులు, ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కరీంనగర్లో ఉద్యమకారులపై రేవంత్ రెడ్డి తుపాకి ఎక్కుపెట్టిన సంగతి ప్రజలు మరిచిపోలేదని గుర్తు చేశారు. ఆనాడు చంద్రబాబు పంచన చేరి ఉద్యమాన్ని అణిచివేసే కుట్ర చేశాడని రేవంత్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ ప్రభుత్వం తెలంగాణలో రాక్షస పాలన కొనసాగుస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారానే తెలంగాణలో ప్రతి ఎకరాకు సాగు నీరు అందించిన ఘనత కేసిఆర్ దే నని గుర్తుచేసారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి చేయడం గురించే ఆలోచించిందని అన్నారు. అతి తక్కువ సమయంలో అద్భుతమైన పరిపాలన అందించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని, పేద ప్రజలను ఆదుకున్న ప్రభుత్వం దేశంలో కెసిఆర్ ప్రభుత్వం ఒకటే అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. సింగరేణి కార్మికులకు అడగకుండానే వారి సమస్యలు పరిష్కారం చూపించిన ఘనత కేసీఆర్ దేనని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన 1200 వందల మంది ఉద్యమకారుల కుటుంబాలకు కేసీఆర్ ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం అనేది తెలంగాణ ప్రజల ఆలోచనల నుండి పుట్టిందని విగ్రహాన్ని ముట్టుకుంటే తెలంగాణ ఉద్యమాన్ని, ప్రజలను కించపరిచినట్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో కార్మికులకు, కర్షకులకు కష్టాలు వచ్చాయని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల పేరు చెప్పి హామీల అమలు జాప్యం చేస్తున్నారని అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 6 గ్యారంటీలు అమలు కావాలంటే కేంద్రంలో ఇందిరామరాజ్యం రావాలి అంటూ దాట వేస్తున్నారని అన్నారు. తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని దుర్భాషలాడటాన్ని ఖండిస్తున్నాం అన్నారు. ప్రజలు ,కార్యకర్తలు ఎవరు అదర్యపడవద్దని గెలుపు, ఓటములు రాజకీయాల్లో సహజమని అన్నారు. కార్యకర్తలు,ప్రజలకు ఎళ్ళవేలలా అందుబాటులో ఉంటామని అన్నారు.

**తెలంగాణ సమాజానికి కేసీఆర్ కి ముఖ్యమంత్రి క్షమపణ చెప్పాలి..**

మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్.

తెలంగాణ సమాజానికి కేసీఆర్ కి ముఖ్యమంత్రి క్షమపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని దుర్భాషలాడటాన్ని ఖండిస్తున్నాం అన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటామని ఎవ్వరు అధైర్యపడవద్దని అన్నారు. ముందుంగా ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి దిష్టి బొమ్మను మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగీ అనిల్ కుమార్,రాష్ట్ర నాయకు రాలు మూల విజయరెడ్డి, ఎంపీపీ వాల్య అనసూయ రాంరెడ్డి, జడ్పీటీసీ ఆముల నారాయణ,డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు,కార్పొరేటర్లు పెంట రాజేష్, శ్రీనివాస్, దొంత శ్రీనివాస్, కొమ్ము వేణు గోపాల్,కల్వచర్ల కృష్ణవేణీ,బాదె అంజలి,కో ఆప్షన్ సభ్యులు తస్నీం బాను,నాయకులు నడిపెల్లి మురలీధర్ రావు,జె.వి రాజు,గోపు అయులయ్య యాదవ్,రాకం దామోదర్, కలువల సంజీవ్,దివాకర్,పర్లపల్లి రవి,అచ్చే వేణు, నారాయణదాసు మారుతి,బోడ్డుపల్లి శ్రీనివాస్, మేతుకు దేవరాజ్,తిరుపతి నాయక్,తోకల రమేష్, పిల్లి రమేష్,సట్టు శ్రీనివాస్,ఇరుగురాళ్ల శ్రావన్,జడ్సన్ జిట్టవేని ప్రశాంత్,గఫార్,ఓదేలు తదితరులు పాల్గొన్నారు.



## గృహజ్యోతి పథకానికి వివరాలను తెలపాలి



**- ఖిలాషాపూర్ విద్యుత్ ఏఈ రవీందర్**

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) ఫిబ్రవరి 6 :** విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతి పథకం పొందుటకు తమ ఆధార్ కార్డు, ఆహార భద్రతా కార్డు (రేషన్ కార్డు) సెల్ ఫోన్ వివరాలను విద్యుత్ సిబ్బందికి తెలుపాలని ఖిలా షాపూర్ ఏఈ రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిలాసాపురం సబ్ స్టేషన్ పరిధిలోని పరిధిలోని గ్రామాల విద్యుత్ వినియోగదారుల ఇళ్ల వద్దకు మీటర్ రీడింగ్ తీయుటకు విద్యుత్ సిబ్బంది వస్తారని, వారికి తమ వివరాలను తెలిపి సహకరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్లు లోపు వరకు ఉచితంగా విద్యుత్ పొందవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 15 రోజుల్లోగా చిరు వ్యాపారులకు దుకాణాలు కేటాయించండి.. రోడ్లన్నీ శుభ్రంగా ఉంచాలి

**- జాయింట్ కలెక్టర్ అరుణశ్రీ**



**జ్యోతి నగర్ ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చిరు వ్యాపారుల కోసం నిర్మించిన దుకాణ షెడ్లను వారికి కేటాయించి వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జై అరుణ శ్రీ అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం ఎన్ టి పి సి ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ వద్ద వీధి వ్యాపారుల కోసం నిర్మించిన షెడ్లను పరిశీలించారు. కూరగాయలతో పాటు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వీధి వ్యాపారుల కోసం నిర్మించిన షెడ్లను నిరుపయోగంగా ఉంచకుండా 15 రోజుల్లోగా వారికి కేటాయించాలని ఆదేశించారు వీటితోపాటు గౌతమి నగర్ కాలనీ, గోదావరిఖనిలో ఏర్పాటుచేసిన వాటిని కూడా వెంటనే వీధి వ్యాపారుల కేటాయించాలని అన్నారు. మెయిన్ రోడ్లు తప్ప మిగతా అన్ని రోడ్లు అపరిశుభ్రంగా ఉంటున్నాయని మున్సిపల్ కమిషనర్ను ఆమె ప్రశ్నించారు. రోజు అన్ని రోడ్లు శుభ్రంగా ఉంచేలా చూడాల్సిన బాధ్యత కమిషనర్ పైనే ఉందన్నారు. పని చేయకపోతే వారిని తొలగించాలని సూచించారు. శానిటేషన్కు ఎంతో ప్రాధాన్యత ఇవ్వాలని పచ్చదనం పరిశుభ్రత వెల్లివిర్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్, మెప్మా జిల్లా అధికారి రజని తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు

## గృహ జ్యోతి పథకంకు బిల్లింగ్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ

**- సిఎండి కె.వరుణ్ రెడ్డి**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరంన్యూస్) ఫిబ్రవరి 6:** రఘునాథపల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ ఆవరణలో ఉన్న ఈఆర్వో కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకంకు సంబంధించిన బిల్లింగ్ ప్రక్రియను టీఎస్ఎన్పిడిసిఎల్ సిఎండి కె. వరుణ్ రెడ్డి మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గృహ జ్యోతి పథకం కొరకు సేకరిస్తున్న ఆధార్ కార్డుతో పాటు రేషన్ కార్డు అప్డేట్ను పరిశీలించి బిల్లింగ్ చేసే సిబ్బందికి పలు సూచనలు పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉన్న పాజెక్టు డైరెక్టర్ టి.సదర్లాల్, జనగామ ఎస్ఇ టి.వేణుమాధవ్, డిఇ ఎంఎల్ఎన్ రెడ్డి, ఎడిఇ మనోహర్ రెడ్డి, ఎఇ రాహుల్ తరులు పాల్గొన్నారు.

## నేడు (7న) తమ్మినేని ఖమ్మం జిల్లా ఆఫీస్‌కు రాక..



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్):** మంగళవారం ఇటీవల అనారోగ్యానికి గురైన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హైదరాబాద్ ఎఐజి హాస్పిటల్‌లో చికిత్స అనంతరం సంపూర్ణ ఆరోగ్యంతో బుధవారం ఉదయం ఖమ్మం జిల్లాకు వస్తున్నారని, సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో ఉదయం 10 గం.లకు జరిగే పార్టీ జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొంటారని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జనరల్‌బాడీ సమావేశానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా ప్రజా సంఘాల బాధ్యులు, మండల కార్యదర్శులు, మండల /పట్టణ కమిటీ సభ్యులు మరియు జిల్లా సెంటర్ శాఖా కార్యదర్శులందరూ హాజరుకావాలని ఆయన తన ప్రకటనలో ఆయన కోరారు.

## ఖబర్దార్ బాల్క సుమన్.. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు...

**- ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయానీథి...**
**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు...**



**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 6/అక్షరం న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం బిఆర్ఎస్ నాయకులపై చేసిన విమర్శలకు ప్రతిస్పందనగా మాజీ ఎంపీ బాల్క సుమన్ చేసిన తీవ్ర వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు మండిపడ్డారు.ఈ సందర్భంగా మంగళవారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు... రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ నాయకులను చీదరించినప్పటికీ బుద్ధి రాలేదని,వీరు అధికారంలో ఉన్నప్పుడు పోరుగు రాష్ట్రం వాళ్లు నాగర్జున సాగర్ లో వాటా కబ్జా చేశారని కనీసం వారిపై చర్యలు తీసుకోలేని పిరికిపందలు నేడు సీఎం రేవంత్ రెడ్డి పై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు.బిడ్డ బాల్క సుమన్ సీఎం పై అవాకులు చవాకులు పేలిన నీవు రాష్ట్రంలో తిరిగే అర్హత కోల్పోయామని ఇంకా నీకు చెడ్డ రోజులు మొదలయ్యాయన్నారు.పదేళ్లకు పైగా రాష్ట్రాన్ని యదేచ్ఛగా దోచుకున్న మీకు రాష్ట్రం అభివృద్ధి,ప్రజల సంక్షేమం అవసరం లేదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ శ్రేణులు తలుచుకుంటే నీవు నీ బాసులు రాష్ట్రంలో ఎక్కడ తిరగలేరని హెచ్చరించారు.ప్రజలు అధికారం నుండి తిరస్కరించిన బాల్క సుమన్ లాంటి బీఆర్ఎస్ నాయకుల మిడిసిపాటు తనానికి ప్రజలు మరొకసారి బుద్ధి చెప్పే సందర్భం త్వరలోనే ఉందని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పూర్తిగా ముడిచిపెట్టుకుపోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్ర సీఎం పై అహంకార పూరిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ ను కఠినాతి కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు...

# ఆయిల్ ఫామ్ దేశీయ రైతులను ఆదుకోవాలి..

**- గిట్టుబాటు ధర కల్పించి, జీవనోపాధి కి భరోసా ఇవ్వాలి..**
**- దిగుమతి సుంకాలు పెంచాలి...**
**- డైనమిక్ ఇంపోర్ట్ డ్యూటీ మెకానిజం ను రూపొందించాలి...**
**- విదేశీ పోటీ నుంచి దేశీయ రైతులను ఆదుకోవాలి..**
**- దేశీయ ఆయిల్ ఫామ్ రైతుల సమస్యలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి లేఖ రాసిన ఎంపీ నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్):** దేశీయంగా ఆయిల్ ఫామ్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కోరారు. ఎంపీ నామ ఈ మేరకు ప్రధాన మంత్రి కి ప్రత్యేకించి, లేఖ రాశారు. ఆయిల్ ఫామ్ సాగుకు సంబంధించిన వయబిలిటీ మద్దతు ధరను సవరించడం ద్వారా ఆయిల్ పామ్ రైతులకు లాభదాయ కమైన ధర కల్పించి, వారి జీవనోపాధికి భరోసా కల్పించి, ఆదుకోవాలన్నారు. దేశీయ ఆయిల్ ఫామ్ రైతులను రక్షించడానికి సీపీవో (క్రూడ్ పామ్ ఆయిల్)పై దిగుమతి సుంకాలు విధించడం ద్వారా దేశీయ రైతులనుఅదుకోవచ్చని నామ పేర్కొన్నారు. దేశంలో ఎడిబుల్ ఆయిల్ స్వయం సమృద్ధిని సాధించడానికి, రైతుల జీవనోపాధి మెరుగు పడాలంటే "డైనమిక్ ఇంపోర్ట్ డ్యూటీ మెకానిజం"ను రూపొందించి, దిగుమతి సుంకాలను మళ్లీ విధించాలన్నారు. తద్వారా అనవసరమైన విదేశీ పోటీ నుండి దేశీయ ఆయిల్ పామ్ రైతుల జీవనోపాధిని కాపాడటానికి అవకాశం ఉంటుందని చెప్పారు. సాగు ఖర్చు కవర్ అయ్యేలా సీపీవో ధరను టన్నుకు రూ. 1,20,000 గా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారని నామ మోడీ దృష్టికి తీసుకెళ్లారు. సీపీవో సుంకం రహిత దిగుమతులు దేశవ్యాప్తంగా ఆయిల్ పామ్ , ఇతర ఆయిల్ సీడ్స్ రైతులపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని లేఖలో నామ పేర్కొన్నారు. మే 2022 నెలలో టన్నుకు రూ. 23,635 ఉన్న ఫ్రెష్ ఫ్రూట్ బంచ్ ( ఎఫ్ఎఫ్ బి ) ధర అక్టోబర్ 2023 నాటికి రూ. 12,100 కి పడిపోయిందన్నారు.ఫలితంగా %జూా% ధరలు టన్నుకు రూ.1,45,000/- నుండి రూ.74,000కిపడిపోయాయని, గతంలో 49 శాతంగా ఉన్న దిగుమతి సుంకాలుఊహించని విధంగా ఏప్రిల్ 2022 నాటికి సున్నాకి చేరాయని, ఇది రైతులకు భారీ నష్టాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. 2017 సంవత్సరంలో ఆయిల్ పామ్ రైతులు ప్రతి టన్ను ఎఫ్ఎఫ్ బికి రూ.13,000 చొప్పున ఆయిల్ పామ్ సాగు ఖర్చును పరిగణనలోకి తీసుకున్నారని, కానీ ఇప్పుడు ఎరువులు , ఇతర ఇన్‌పుట్ ఖర్చులు 100 శాతం కంటే ఎక్కువ పెరిగాయని చెప్పారు. ప్రతి టన్ను ఎఫ్ఎఫ్ బి ఉత్పత్తి వ్యయం రూ. 18,000 కి పెరిగిందన్నారు.కానీ దురదృష్టవశాత్తు ప్రభుత్వ వయబిలిటి మద్దతు ధర చాలా తక్కువుగా ఉందన్నారు. సాధ్యత ధర ఫార్ములాలో ఉప-ఉత్పత్తుల (గింజలు) విలువను కలిగి ఉండదని, బాధ్యత ధర ఒఇఆర్ లో 19 శాతం ఉంటుందని, దీని వల్ల రైతులకు భారీ నష్ట%శీ% కలుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ఇప్పుడు ఒఇఆర్లో 19.32 శాతం లో 14.54 శాతం వాటా, ఉప-ఉత్పత్తులలో (గింజలు) 75.25 శాతం వాటా ఇవ్వబడుతోందని, ఇది మొత్తంగా ఒఇఆర్లో22శాతానికి దగ్గరగా వస్తుంది కాబట్టి, ప్రభుత్వం ప్రకటించిన విధంగా 19 శాతం కాకుండా దాదాపు 22 శాతం ఉండే ఉప-ఉత్పత్తుల విలువను చేర్చాలని నామ కోరారు.అంతేకాకుండా, ఎంఓయూ షరతులను వర్తింపజేయకుండా భవిష్యత్తులో సీపీవో ధరలను పెంచిన తర్వాత కూడా ప్రస్తుత ధర సూత్రం వలె గింజల వాటాను చేర్చడం ద్వారా వయబిలిటీ ధర సూత్రాన్ని కొనసాగించాలని రైతులు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారని పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించి, వయబిలిటీ ధరను సవరించడానికి , సాగు ఖర్చును కవర్ చేయడానికి లాభదాయకమైన ధరను ప్రకటించడానికి అన్ని వాటాదారులతో నిర్వహించే సమావేశానికి పిలవాలని ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రధాన మంత్రి ని కోరారు.

# వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ఇద్దరి దుర్మరణం

**- ముగ్గురికి గాయాలు**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఫిబ్రవరి 6:** మండల కేంద్రంలోని ఖిలాషాపూర్ రోడ్డు సమీపంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుకు సంబంధించిన పిల్లర్ను ఖిలాషాపూర్ నుండి రఘునాథపల్లికి వెళ్తున్న సిఫ్ట్ డిజైర్ కారు వేగంగా డీ-కొన్న సంఘటనతో పాటు రఘునాథపల్లి టోల్ ప్లాజా వద్ద ఆగి ఉన్న ఇసుక లారీని మరో ఇసుక లారీ ఢీ-కొనే క్రమంలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన మంగళవారం తెల్లవారు జామున జరిగింది. ఘటనలో .జనగామ పట్టణంలోని బాణాపురంకు చెందిన మేడిపల్లి కళ్యాణ్ (22), నల్గొండ జిల్లా చింతపల్లి మండలం చౌళ్ల తండాకు చెందిన లారీ డ్రైవర్ ఇస్లావత్ రవి (26) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నారు. జనగామ మండలం ఎర్రగొల్లపాడు గ్రామానికి చెందిన చిర్రసాయి లక్ష్మారెడ్డి తన స్నేహితులైన మేడిపల్లి కళ్యాణ్, వినయ్. వంశీరెడ్డిలతో కలిసి సిఫ్ట్ డిజైర్ కారులో మల్లన్నగండికి వెళ్లి తిరిగి అదే కారులో వయా ఖిలాషాపూర్ గ్రామం నుండి రఘునాథపల్లి మీదుగా జనగామకు వెళు న్న క్రమంలో రఘునాథపల్లి ఏఎస్ఆర్ గార్డెన్ సమీపంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు పిల్లర్కు కారు వేగంగా ఢీకొంది. ఘటనలో కారులో ఉన్న మేడిపల్లి కళ్యాణ్ అక్కడిక్కడే దుర్మరణం చెందగా, మరో ముగ్గురికి గాయాలయ్యాయి.

**టోల్ ప్లాజా వద్ద రెండు లారీల మధ్య ఇరుక్కోని డ్రైవర్ దుర్మరణం**

రఘునాథపల్లి టోల్ ప్లాజా సమీపంలో కాళేశ్వరం నుండి హైదరాబాద్ వైపు ఇసుక లోడుతో వెళ్లే లారీని నిలిపి వేసి లారీ డ్రైవర్ ఇస్లావత్ రవి రోడ్డు పక్కనే ఉన్న టీ స్టాల్లో టీ తాగడానికి వెళ్లాడు. ఇదే క్రమంలో ఇసుక లోడ్తో వస్తున్న మరో లారీని డ్రైవర్ భూక్య బిక్కు ఇస్లావత్ రవి ఆపిన ఇసుక లారీ ముందు నిలిపి అతను కుడా టీ తాగేందుకు టీ స్టాల్కు వెళ్లాడు. రెండు లారీల డ్రైవర్లు టీ తాగుతుండగా, ఇస్లావత్ రవి డ్రైవర్గా ఉన్న లారీకి అతను హ్యాండ్ బ్రేక్ వేయక పోవడం వల్ల ఇసుక లోడ్తో ఉన్న లారీ మెల్లిగా కదులుతూ ముందు ఉన్న లారీని ఢీ కొటేందుకు వెళ్తున్న విషయాన్ని గమనించిన ఇస్లావత్ రవి ఎలాగైనా లారీని నిలిపి వేయాలనే అత్రుతతో లారీ వెనుక భాగం నుండి కాకుండ రెండు లారీల మధ్య నుండి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలోనే రెండు లారీల మధ్య ఇరుక్కోని తలకు తీవ్ర గాయాలు కావడంతో అతను అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళలు, చిన్నారుల రక్షణ, బాధితులకు అండగా భరోసా కేంద్రం

**- భరోసా కేంద్రంలను వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర డిజిపి రవి గుప్తా ఐపిఎస్**



**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 6 అక్షరం న్యూస్:** లైంగిక దాడులకు గురైన మహిళలు, బాలబాలికలకు భరోసా, రక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భరోసా కేంద్రాల ఏర్పాటులో భాగంగా ఈరోజు పెద్దపల్లి జోన్ లోని రంగంపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో సీసీసీ నస్పూర్ లో ఉమేన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన భరోసా కేంద్రాలని రాష్ట్ర పోలీస్ డిజిపి రవి గుప్తాతో అడిషనల్ డిజిపిలు షికా గొయల్, మహేష్ భగత్ తో కల్సి వర్చువల్ ద్వారా జనగాంలో నూతనంగా నెలకొల్పబడిన భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పెద్దపల్లి జోన్ డా.డిసిపి చేతన ఐపిఎస్., మంచిర్యాల జోన్ ఏసీపీ లు, పోలీసు అధికారులతో కలిసి శిలా ఫలాకాన్ని ప్రారంభించారు. భరోసా కేంద్రం లైంగిక దాడులకు గురైన బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతుంది. ఇందులో భాగంగానే భాదితులకు న్యాయపరమైన సహకారంతో పాటు వైద్య సహకారాన్ని అందించబడుతుంది. వీటితో పాటు బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుంది. అవసరంనుకుంటే బాధితులకు భరోసా కేంద్రంలో ఆశ్రయం కల్పించబడటంతో పాటు బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారన్ని అందించడం జరుగుతుంది.ఈ కేంద్రంలో లీగల్, మెడికల్ సిబ్బంది తో పాటు ఇతర సహాయ సిబ్బందికి సంబందించి పూర్తిగా మహిళలు విధులు నిర్వహిస్తారని. ముఖ్యం బాధితులు పోలీస్ స్టేషన్ కు వెళ్లనవసరం లేకుండా బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతుందని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమం పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేష్,గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్,మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి, జైపూర్ ఏసీపీ మోహన్, బెల్లంపల్లి ఏసీపీ సదయ్య, ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు, ఎస్ఐ లు, భరోసా కేంద్రం సిబ్బందితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సరీలో ఎండిపోతున్న మొక్కలు

**- మొక్కల పెంపకం పై కొరవడిన పర్యవేక్షణ**



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్):** ప్రభుత్వం గ్రామాలలో పచ్చదనం పెంపొందించేందుకు లక్షలు వెచ్చించి మొక్కల పెంపకం చేపట్టింది. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపంతో మొక్కలు నాటకుండానే, ప్రజలకు పంపిణీ చేయకుండానే నర్సరీలోనే ఎండిపోతున్నాయి. రికార్డులలో మాత్రం మొక్కలు పెంచిన్నట్లు నిధులు డ్రా చేస్తున్నారు,గాని ప్రజలకు మాత్రం ఎలాంటి ఉపయోగం లేదు.అధికారుల పర్యవేక్షణ లోపం వలనే ఇలాంటి దుస్థితి నెలకొంది. భీమదేవరపల్లి మండలం బొల్లోనిపల్లి గ్రామంలో ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల పెంపకానికి నర్సరీని ఏర్పాటు చేసింది. గత కొన్ని రోజులుగా వివిధ రకాలకు చెందిన మొక్కలను గ్రామపంచాయతీ ఆవరణలో పెంపకం చేపట్టారు. అయితే మొక్కలను పరిరక్షించేవారు లేక, ఎండల తీవ్రతతో ప్రజలకు వాటిని అందించకుండానే ప్యాకెట్లలోనే ఎండిపోతున్నాయి. మొక్కల పెంపకానికి లక్షలు ఖర్చు చేస్తున్నా అవి ఎందుకు పనికి రాకుండా పోతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. గత కొన్ని రోజులుగా పంచాయతీ కార్యదర్శి సెలవులో ఉన్నారు. దీంతో మొక్కల పర్యవేక్షణ పై ఎవరు స్పందించటం లేదని, గ్రామంలో పారిశుధ్యం లోపించిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి మొక్కల పరిరక్షణపై దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 06 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీబద్ది పోచమ్మ అమ్మవారి ఆలయానికి మంగళవారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో భక్తులు కుటుంబ సమేతంగా బోనాల మొక్కులు చెల్లించుకునేందుకు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయంతోపాటు పరిసరప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారికి ఇష్టమైన పసుపు కుంకుమలను, బోనాల నైవేద్యాలను సమర్పించుకొని సేవలో తరించారు. తమ ఇంటిల్లిపాదినీ పిల్లాపాపలను చల్లగా చూడు తల్లి అంటూ అమ్మవారిని భక్తులు వేడుకున్నారు.

# ఠాగూర్ స్టేడియంలో క్రికెట్ పోటీలు ప్రారంభం













**- చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్ ప్రసంగం**

**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,ఫిబ్రవరి6,(అక్షరం న్యూస్ ):** మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలో గల రామకృష్ణపూర్ పట్టణంలోని సింగరేణి ఠాకూర్ స్టేడియంలో కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ కాకా వెంకటస్వామి జ్ఞాపకార్థం పెద్దపల్లి పార్లమెంట్ స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించారు.ఆ క్రికెట్ పోటీలకు చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆయన కొడుకు కాంగ్రెస్ యువనేత గడ్డం వంశీకృష్ణతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైనారు.దాంతో వెంకటస్వామి చిత్రపటానికి పూలదండలు వేసి జ్యోతి ప్రజ్వలనతో ఆ క్రీడా పోటీలను లాంచనంగా ప్రారంభించారు.ఆ నేపథ్యంలోనే ముందుగా టాస్ వేసి క్రీడాకారులను ఎమ్మెల్యే వివేక్ పరిచయం చేసుకున్నారు.తదానంతరం బ్యాటింగ్ బౌలింగ్ చేసి ఆ క్రికెట్ పోటీలను ఆ ఇద్దరూ ప్రారంభించారు.ఆ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ.. క్రీడాకారులు ఇంకా యువకులను దృష్టిలో పెట్టుకొని చెన్నూరు నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలలో స్టేడియంలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే ఆయన తండ్రి మాజీ ఎంపీ స్వర్గీయ వెంకటస్వామి చేసిన కృషిని గుర్తు చేశారు.ప్రజల కోసం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి రఘునాథరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏండి.అబ్దుల్ అజీజ్, సత్యపాల్,పూల్లూరి కళ్యాణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేపై ములుకనూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం**



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సోమవారం చేసిన అనుచిత వ్యాఖ్యలపై భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కాదాసు రాజేష్ ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి పై బాల్క సుమన్ మంచిర్యాల పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు బగ్గుమన్నాయి. మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అనంతరం ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బాల్క సుమన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప, కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, మాదుగుల గోపి, బొల్లి సుమన్, సురేష్, భాష, సమ్మయ్య, సంపత్, మోహన్, మహేష్, తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 6/అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ నేతృత్వం లో సీఎం రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.బాల్క సుమన్ కేటీఆర్ బానిస అంటూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్ఎస్ యు ఐ నాయకులు మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలనను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్ర పదజాలంతో మాట్లాడిన గడీల బానిస బాల్క సుమన్ దిష్టి బొమ్మను ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంలో ఉదయ్ రాజ్ మాట్లాడుతూ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ప్రజలు ఓడించిన వారికి బుద్ధి రాలేదు.అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో రెచ్చిపోయారు.అదే అహంకారంతో మళ్ళీ మాట్లాడుతున్నారు.అహంకారాన్ని సహించలేకనే ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెప్పారు. బిఆర్ఎస్ అవినీతిపై చర్చను పక్కదారి పట్టించడానికే సీఎం రేవంత్ పై అనుచిత వాక్యాలు చేయించిన కేటీఆర్ తమ వైఖరిని మార్చుకోక బానిస కుక్కలతో మొరిగిస్తే కేటీఆర్ కు ఎన్ ఎస్ యు ఐ విద్యార్థులుగా తగిన గుణపాఠం చెప్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాతిపెల్లి రవి, పాతిపెల్లి ఎల్లయ్య,పెద్దెల్లి ప్రకాష్, దాసరి సాంబమూర్తి, మల్లికార్జున్, బొమ్మక శ్కెలజ రాజేష్, వెంగళపద్మబాబు, జిల్లా కమిటీ నాయకులు సుతారి లక్ష్మణ్‌బాబు, కొప్పుల శేఖర్, కళ్యాణి సింహాచలం, గడ్డం శేఖర్, ఆడెపు రవి, అనుమ సత్యనారాయణ, రహీం, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు గట్ల రమేష్, కౌటం సతీష్, దాసరి విజయ్, పంజా శ్రీనివాస్, ఉదయ్ రాజ్, నజీమోద్దీన్, దూళికట్ట సతీష్, ఫజల్, బెంద్రం రాజిరెడ్డి, గుంపుల తిరుపతి, చంద్రమోహన్, గుమ్మడి రవి, దీపక్, మద్దెల శ్రీనివాస్, మాలెం మధు, నాయకురాళ్లు రజిత, శోభ, జ్యోతి, కనకలక్ష్మి, లావణ్య, డివిజన్ అధ్యక్షులు మల్లయ్యగౌడ్, సిరిశెట్టి సతీష్, రాజ్‌కుమార్,ప్రవీణ్,అనీల్,వంశీ నాయకులూ దుర్గ ప్రసాద్,సుమంత్,శ్రీమాన్,సాగర్,వాసు,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆట 2024 క్యాలెండర్లను ఆవిష్కరించిన మంత్రులు...




**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్) ఖమ్మం :** హైదరాబాద్ సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి డి .శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆట వ్యవస్థాపక అధ్యక్షులు బెక్కంటి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఆట 2024 రాష్ట్ర కార్యవర్గ క్యాలెండర్లను మరియు జిల్లా శాఖల క్యాలెండర్లను ఆవిష్కరణ జరిగింది . ఈ కార్యక్రమంలో ఆట టీం రాష్ట్రా కార్యవర్గ సభ్యుడు కె.యస్ నాయుడు (ఖమ్మం) , గౌర అధ్యక్షులు జనార్ధన్ ( హైదరాబాద్ ) తదితరులు పాల్గొన్నారు .

## జాతీయస్థాయి నెట్‌బాల్‌లో తృతీయ స్థానం...



**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 6/అక్షరం న్యూస్:** మండలంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ కు చెందిన విద్యార్థినికి జాతీయ స్థాయి నెట్ బాల్ లో తృతీయ స్థానం సాధించినట్లు మంగళవారం నాడు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.జనవరి 31 నుంచి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బోరవానిలో జనవరి 31 నుంచి జరిగిన 36వ జూనియర్ జాతీయ నెట్ బాల్ ఫాస్ట్ ఫైవ్ ఛాంపియన్ షిప్ లో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొన్న పాఠశాలకు చెందిన విద్యార్థిని గుగులోతు ఐశ్వర్య ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు.ఈ సందర్భంగా ఐశ్వర్యను యాకాంతం గౌడ్,ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్,పీఈటి డెక్క లక్ష్మణ్ మరియు ఉపాధ్యాయులు సన్మానించారు....

## విద్యుత్ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని సిఎండికి వినతి



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /ఫిబ్రవరి.06/ అక్షరం న్యూస్:** విద్యుత్ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జెన్కో మరియు ట్రాన్స్కో సిఎండి ఎస్.ఏ.ఎం .రిజ్వి ని మర్యాదగా పూర్వకంగా కలిసి టిఆర్.వికె.ఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కేవీ జాన్సన్, కోడూరి ప్రకాష్ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. అనంతరం టిఆర్.వికె.ఎస్ నూతన సంవత్సర 2024 డైరీ మరియు క్యాలండర్ అందజేశారు. మెమోరాండం పై సిఎండి సానుకూలంగా స్పందించారు. విద్యుత్ ఉద్యోగులకు ఇవ్వవలసిన డీఏ ను కూడా విడుదల చేయాలని కోరడం జరిగింది .అనంతరం తెలంగాణ జెన్కో విజిలెన్స్ ఎస్పీ ఏ. ముత్యం రెడ్డి కలిసి డైరీ మరియు క్యాలండర్ అందచేయటం జరిగినది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్, ఎస్పీ డిసిఎల్ కంపెనీ అధ్యక్షులు ఎండి యూసుఫ్, ట్రాన్స్కో కంపెనీ కార్యదర్శి పి. రాములు , నవీన్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## గోరు ముద్ద కార్యక్రమానికి విరాళం....!

**విరాళం అందించిన ఫౌండేషన్ వ్యవస్థాపకులు రోమాల ప్రవీణ్.**



**రాజన్న సిరిసిల్ల /వేముల వాడ, ఫిబ్రవరి - 06 (అక్షరం న్యూస్):**దరాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నూకల మర్రి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో టెన్త్ క్లాస్ చదువుతున్న విద్యార్థులకు పౌష్టిక అల్పాహారం అందజే యాలని ఉద్దేశంతో రోమాల ఫౌండేషన్ వ్యవ స్థాపకులు రోమాల ప్రవీణ్ 15 వేల రూపాయలు స్కూలు యజమానియానికి ఇవ్వడం జరిగింది . కార్యక్రమాన్ని ఉద్దేశించి రోమాల ప్రవీణ్ మాట్లాడుతూ తాను చదివిన రోజులలో తను పడ్డ కష్టం తను ఎదుర్కొన్న సమస్యలు ఇప్పటి విద్యార్థులు పడకూడదని విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కొరకు మా ఫౌండేషన్ తరపున విద్యార్థులను ఆదుకుంటామని భవిష్యత్తులో కూడా వారికి మరింత సేవ చేయడానికి ఎల్లవేళలా ముందుంటామని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో నూకలమర్రి ఎంపీటీసీ బొడ్డు రాములు - శంకరవ్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బుర్ర సదానందం, మాజీ సర్పంచ్ వకులబరణం శ్రీనివాస్, ఈర్యా నాయక్,పర్శారములు,కమలాకర్,,అంజనికుమర్,రేకబ్,శంకరయ్య, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కిరాణా షాపుల్లో చాక్లెట్లు కొంటున్నారా...



**భద్రాద్రికొత్తగూడెం,పినపాక, ఫిబ్రవరి06(అక్షరంన్యూస్):** కిరాణా షాపుల్లో చాక్లెట్లు కొంటున్నారా మనం తినే చాక్లెట్లేనా లేక మత్తెక్కించే గంజాయి చాక్లెట్లా చూసుకోవాలని సిఐ శివప్రసాద్ సూచించారు. మంగళవారం రాత్రి జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం పినపాక మండలం ఈ బయ్యారంలో సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో దుకాణాల తనిఖీ నిర్వహించారు. దుకాణాల్లో అమ్మే చాక్లెట్లను పరిశీలించారు. గంజాయి చాక్లెట్లను విక్రయిస్తుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. యువతను లక్ష్యంగా చేసుకొని ఈ దందా కొనసాగించేందుకు అక్రమార్కులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. కానీ వారి ప్రయత్నాలను పోలీస్ శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ చిత్తు చేస్తున్నారన్నారు. అయితే యువతతో పాటు వారి తల్లిదండ్రులు ఈ గంజాయి చాక్లెట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత, చిన్నపిల్లలు తెలియకుండా ఈ చాక్లెట్లు కొనుగోలు చేసి తింటే వాటికి బానిసలై భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనన్నారు. గంజా చాక్లెట్లను దుకాణాల్లో విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## రాష్ట్రానికి అద్భుతమైన పరిపాలనందించిన ఘనత కేసీఆర్‌దే...

**- తెలంగాణ పచ్చి వ్యతిరేకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..**

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్...**



**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి6/అక్షరం న్యూస్:** తెలంగాణ పచ్చి వ్యతిరేకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్ అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం నాడు మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడారు..తెలంగాణకు పచ్చి వ్యతిరేకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డని ధ్వజమెత్తారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై దాడులకు పాల్పడితే సహించేది లేదని మా నాయకుడు కేసీఆర్ ను ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు.అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన మంత్రులు,ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో కరీంనగర్లో ఉద్యమకారులపై రేవంత్ రెడ్డి తుపాకి ఎక్కుపెట్టిన సంగతి ప్రజలు మరిచిపోలేదని గుర్తు చేశారు.ఆనాడు చంద్రబాబు పంచన చేరి ఉద్యమాన్ని అణిచివేసే కుట్ర చేశాడని రేవంత్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ ప్రభుత్వం తెలంగాణలో రాక్షస పాలన కొనసాగుస్తుందని విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారానే తెలంగాణలో ప్రతి ఎకరాకు సాగు నీరు అందించిన ఘనత కేసిఆర్ దే నని గుర్తుచేసారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను అభివృద్ధి చేయడం గురించే ఆలోచించిందన్నారు.అతి తక్కువ సమయంలో అద్భుతమైన పరిపాలన అందించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని,పేద ప్రజలను ఆదుకున్న ప్రభుత్వం దేశంలో కెసిఆర్ ప్రభుత్వం ఒకటేనన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కొనియాడారు.సింగరేణి కార్మికులకు అడగకుండానే వారి సమస్యలు పరిష్కారం చూపించిన ఘనత కేసీఆర్ దేనని గుర్తు చేశారు.తెలంగాణ ఉద్యమంలో అమరులైన 1200 వందల మంది ఉద్యమకారుల కుటుంబాలకు కేసీఆర్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో కార్మికులకు,కర్షకులకు కష్టాలు వచ్చాయని అన్నారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.పార్లమెంట్ ఎన్నికల పేరు చెప్పి హామీల అమలు జాప్యం చేస్తున్నారని అన్నారు.స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 6 గ్యారంటీలు అమలు కావాలంటే కేంద్రంలో ఇందిరామ్మరాజ్యం రావాలంటూ దాట వేస్తున్నారని అన్నారు.తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని దుర్భాషలాడటాన్ని ఖండిస్తున్నాం అన్నారు.ప్రజలు,కార్యకర్తలు ఎవరు అదర్యపడవద్దని గెలుపు,ఓటములు రాజకీయాల్లో సహజమని అన్నారు.కార్యకర్తలు,ప్రజలకు ఎళ్ళవేలలా అందుబాటులో ఉంటామన్నారు.కెసిఆర్,కేటీఆర్, శంకర్ నాయక్ అడుగుజాడల్లో నడుచుకుంటూ ప్రజల కష్టసుఖాల్లో పాల్పంచుకుంటూ ప్రతిపక్ష పాత్ర పకడ్బందీగా పోషిస్తామని తెలిపారు.మరోసారి కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు...

## సర్పంచ్, ఉపసర్పంచ్‌కు సన్మానం



**కరీంనగర్/సైదాపూర్,ఫిబ్రవరి06(అక్షరం న్యూస్):**మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలోని లక్ష్మీ ప్రసన్న గ్రామైఖ్య సంఘం,లక్ష్మిగణపతి గ్రామైఖ్య సంఘాల ఆధ్వర్యంలో ఐదేండ్ల పదవి కాలం పూర్తి చేసుకున్న తాజా మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ కొత్త రాజిరెడ్డి,పున్నం మాలతి లకు శాలువాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో వి ఓ ల అధ్యక్షుల శారద, సోన,కారోబార్ నర్సింగోజు శ్రీనివాస్ విఓఏలు వోడ్నాల యాదలక్ష్మీ,విశ్వపతి హేమలత,మాజీ యంపిటిసి గుండేటి వనిత,జైనాభి,విజయ వెంకటలక్ష్మీ,కోమల,కవిత భారతవ్వ,నీల సరిత,లత,సంగీత,రజిత కేతవ్వ,మౌనిక మహిళలు పోల్లోన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం.. స్పెషల్ డ్రైవ్..



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గ్రామాల్లో నేటి నుండి 15 వ తేదీ వరకు పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎల్.భాస్కర్ తెలిపారు. తొమ్మిది రోజులు జరిగే ఈ స్పెషల్ డ్రైవ్ లో పల్లె ప్రకృతి వనం, తెలంగాణ క్రీడా ప్రాంగణాల పరిరక్షణ, పారిశుద్ధ్యం, చెత్తాచెదారం తొలగింపు, వైకుంఠ ధామాల్లో పిచ్చి మొక్కల తొలగింపు, మురికి కాలువలను శుభ్రం చేయడం, రక్షిత మంచినీటి సరఫరా నీటి ట్యాంకులను శుభ్రం చేయడం, క్లోరినేషన్ చేయడం, గ్రామాల్లో డ్రై డే పాటించేలా చర్యలు తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గూర్చి ప్రజల్లో అవగాహన కల్పించడం, తదితర పనులపై స్పెషల్ డ్రైవ్ కొనసాగనుంది. నేడు గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలతో మొదలై, పారిశుద్ధ్య కార్మికుల సన్మానంతో స్పెషల్ డ్రైవ్ ముగియనుంది.

## మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



**కొడకండ్ల,జనవరి06(అక్షరం న్యూస్):** మాజీ శాసన సభ్యులు బాల్క సుమన్ దిష్టిబొమ్మను ఎన్ఎస్ యూఐ నాయకులు మంగళవారం రోజున దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ యూఐ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు దేశగాని హరగోపాల్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధిని జీర్ణించుకోలేక తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిపై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ ను వెంటనే చటపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ యూఐ నియోజకవర్గ నాయకులు రాపోలు సాయి గణేష్, కొడకండ్ల మండల అధ్యక్షుడు కోల నరేష్,ఎన్ఎస్ యూఐ కొడకండ్ల మండల నాయకులు ఏదుల అఖిల్,ఉమేష్ చారి,విశ్వస చారి, కొడకండ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాకేష్ యాదవ్,మాజీ ఉపసర్పంచ్ జలగం సోమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ ఎస్సై కొండల్ రావుకు ప్రత్యేక రివార్డు అందజేత..



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్):** వృద్ధులను ఎక్కించుకొని వారి వద్ద ఉన్న నగదును కాజేసిన దొంగలను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన తల్లాడ ఎస్సై కొండల్ రావుకు ప్రత్యేక రివార్డు అందించారు. మంగళవారం వైరా ఏసిపి కార్యాలయంలో దొంగలను పట్టుకొని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఏసిపి రెహమాన్ చేతుల మీదుగా ఎస్సైకు రివార్డు అందించి అభినందించారు. విధి నిర్వహణలో చాకచాక్యంగా వ్యవహరించినందుకుగాను సర్కిల్ ఎస్సైలకు రివార్డులు అందించారు.ప్రజల సౌకర్యార్థం ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని జీఎం ను కోరిన వెంటనే ఏర్పాటు.ప్రభావిత డివిజన్ సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్న ఆర్జీ-1జీఎం.

## చింతల శ్రీనివాస్‌కి ధన్యవాదాలు: మద్దెల దినేష్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 6/అక్షరం న్యూస్:** ఓసిపి-5 ప్రభావిత 33వ డివిజన్ లో ప్రజల సౌకర్యార్థం ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ ని కోరిన వెంటనే స్పందించి డివిజన్లలో ప్రజల సౌకర్యం కొరకు 33,34 డివిజన్ల,ఇతర డివిజన్లకు కూడా ఉపయోగ పడే విధంగా హనుమాన్ గుడిలో ఆర్వో వాటర్ ప్లాంట్ సుమారు 20లక్షలకు పైగా నిధులతో ఏర్పాటు చేయడం పట్ల డివిజన్ ప్రజలు ఆర్జీ-1జి ఎం చింతల శ్రీనివాస్ కి కృతజ్ఞతలు చెప్పారన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ ప్రభావిత ప్రాంత డివిజన్ల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కార్మికుల కుటుంబాల,స్థానిక ప్రజల సౌకర్యార్థం కొరకు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.అదే విధంగా రానుంది వేసవికాలం కావడం వల్ల నీటి కొరత తీవ్రంగా ఉంటుందని 33వ డివిజన్ లో బోర్లు కూడా వేయాలని పేర్కొన్నారు.చెడిపోయిన బోర్లు మరమత్తులు చేయాలని అన్నారు.త్వరిత గతంగా 33వ డివిజన్ ప్రజల సౌకర్యార్థం కొరకు వాకింగ్ ట్రాక్,ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని డివిజన్ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారన్నారు.ఆర్వో వాటర్ ప్లాంట్ నిర్మించినందుకు జీఎం కి ధన్యవాదాలు తెలుపుతూ త్వరిత గతంగా ప్లాంటు ను ప్రారంభించాలని కోరారు. ఇంకా ఆర్వో వాటర్ ప్లాంట్ సందర్శించిన వారిలో స్థానిక డివిజన్ యూత్ నాయకులు గోసిక నరేష్, శనిగరపు ప్రసాద్,రవి కిరణ్,ఎం.శ్రీనివాస్,నిఖిల్,అశోక్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడలో జరిగే మహా శివరాత్రి జాతర సమన్వయ సమావేశం..






**- మహాశివరాత్రి జాతర ను రాష్ట్ర పండుగగా భావించి ఏర్పాట్లు చేయాలి.**
**- సాధారణ భక్తులకు దర్శన ఇబ్బందులు దూరం చేసేందుకు.**
**- తిరుమల తరహాలో విఐపి బ్రేక్ దర్శనం.**
**- ఉదయం,సాయంత్రం గంట చొప్పున బ్రేక్ దర్శనం.**
**- విఐపి బ్రేక్ దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్.**
**- సాధ్యాసాధ్యాలపై క్షేత్ర అధ్యయనం చేయాలి.**
**- వీలైతే శివరాత్రి జాతరలోగానే ఏర్పాట్లు చేయాలి.**
**- జాతర విజయవంతంకు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సూక్ష్మ స్థాయి ప్రణాళికలు రూపొందించాలి.**
**- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా, భక్తీభావం ఉట్టిపడేలా మహా శివరాత్రికి న్యూ గ్రాండ్ లుక్ తలపించేలా ఏర్పాట్లు ఉండాలి.**
**- మహా శివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**


**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 06 (అక్షరం న్యూస్):** సాధారణ భక్తులకు దర్శన ఇబ్బందులు దూరం చేసేందుకు... తిరుమల తరహాలో విఐపి బ్రేక్ దర్శనంకు ఏర్పాట్లు చేయాలనీ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులకు సూచించారు. విఐపి బ్రేక్ దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసి ప్రతి రోజూ ఉదయం,సాయంత్రం గంట చొప్పున విఐపి లకు బ్రేక్ దర్శనంకు అవకాశం ఇవ్వాలన్నారు.విఐపి బ్రేక్ దర్శనంకు సాధ్యాసాధ్యాలపై క్షేత్ర అధ్యయనం చేయాలన్నారు.వీలైతే శివరాత్రి జాతరలోగానే బ్రేక్ దర్శనం కు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా, భక్తీభావం ఉట్టిపడేలా మహా శివరాత్రికి న్యూ గ్రాండ్ లుక్ తలపించేలా, భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. భక్తుల కోసం తెల్లని వస్త్రం తో కూడిన చలువ పందిళ్ళు వేయాలని ఆలయ అధికారులకు సూచించారు.మంగళవారం మహాశివరాత్రి జాతరను పురస్కరించుకుని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఓపెన్ స్లాబ్ లో కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశ నిర్వహించారు.సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి, ఎస్పి అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, ట్రైని ఐపిఎస్ రాహుల్ రెడ్డి, ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్,వేములవాడ ఆర్డీఓ మధు సూదన్ , డీఎస్పీ నాగేంద్ర చారి, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మహాశివరాత్రి సజావుగా నిర్వహించేందుకు ప్రభుత్వ శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విశిష్టత, ప్రాధాన్యత పెరగడం వల్ల ఆలయం కు వచ్చే భక్తుల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతోందన్నారు.మహాశివరాత్రి జాతర ను రాష్ట్ర పండుగగా భావించి భక్తులు సులభంగా, వేగంగా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. శివ స్వాములు, పుర ప్రముఖులు, పాత్రికేయుల కు సులభ దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. దర్శన సమయం కూడా అరగంట అదనంగా పెంచాలన్నారు.పుర ప్రముఖులకు గతంలో మాదిరి బ్యాడ్జీ లు అందజేసి సులభ దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రస్తుతం భక్తుల కోసం రెండు క్యూ లైన్ ల సిస్టం ఉన్న దృష్ట్యా విఐపి ల కోసం మూడో క్యూ లైన్ శివరాత్రి లోగా ఏర్పాటు చేయాలని చెప్పారు. బద్ది పోచమ్మ వద్ద కూడా భక్తులకు త్రాగునీరు, కూర్చునేందుకు కుర్చీలను , పందిల్ల సౌకర్యం కల్పించాలని చెప్పారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక బస్సులను పెంచి నడిపించాలన్నారు.భక్తులుకు బస్టాండ్ లో మూత్రశాలలు,త్రాగు నీరుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.కంట్రోల్ రూమ్ ల వద్ద ప్రజా సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి మైకు ద్వారా భక్తులకు తెలియజేసే సౌకర్యం కల్పించాలన్నారు.

### పారిశుద్ధ్య పనుల నిర్వహణ

జిల్లా కలెక్టర్ సూచించినట్లు గతంలో జోన్ ల స్థానంలో మానిటరింగ్ పెంచేందుకు పిన్ పాయింట్ లొకేషన్ లుగా విభజించిప్రతీ పాయింట్ లో ఒక పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలన్నారు ఒక యూనిట్ చొప్పున తీసుకొని దానికి ఒక ఇంచార్జి నియమించి దాని నిర్వహణపై పర్యవేక్షణ ఉంచాలన్నారు.నిఘా నేత్రాలతో జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు శాశ్వత సీసీ కెమెరా లను పెట్టాలన్నారు.భక్తులకు సరిపడా సురక్షిత త్రాగు నీరు సరఫరా చేయాలన్నారు. భక్తులకు క్యూ లైన్ లో మంచి నీరు సరఫరా చేయాలన్నారు.చిరు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు గా వారితో చర్చించాలన్నారు.జాతర విజయవంతంకు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సూక్ష్మ స్థాయి ప్రణాళికలు రూపొందించాలన్నారు. మహా శివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ... మహా శివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సౌకర్యాలు కల్పించాలని చైర్మన్, కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. భక్తులు స్వామి వారి దర్శనాన్ని వేగంగా, సౌకర్యంగా చేసుకునేలా ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని వివరించారు. వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం దాకా, వేములవాడను కనెక్ట్ చేసే అన్ని అప్రోచ్ రోడ్లను , పట్టణ అంతర్గత రోడ్ల మరమ్మత్తు పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్ టీ సీ అధికారులకు సూచించారు. తిప్పాపూర్ ఆర్ టీ సీ బస్ స్టాండ్ లో తాగు నీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, దానికి ఒక అధికారిని నియమించాలని వేములవాడ డీఎంను ఆదేశించారు. ఆలయ వసతి గదుల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఇప్పుడే పరిష్కరించాలని ఈఓ కృష్ణ ప్రసాద్ కు సూచించారు. వేములవాడ మున్సిపల్, ఆలయ అధికారులు సంయుక్తంగా పారిశుధ్య పనులు చేయించాలని, ఎక్కడా ఇబ్బంది రాకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. 'మే ఐ హెల్ప్ యూ' కేంద్రాలు ఏర్పాటు చేయాలని, దానిలో పనిచేసే సిబ్బంది వద్ద ఆలయానికి సంబందించిన పూర్తి సమాచారం, అందరి ఫోన్ నంబర్ లు ఉండాలని తెలిపారు. ఈ కేంద్రాల్లోని వారికి ఆలయానికి సంబందించిన పూర్తి సమాచారం ఉండాలని, వారికి శిక్షణ కూడా ఇవ్వాలని ఆదేశించారు. జాతర విధుల్లో పాల్గొనే అన్ని శాఖల అధికారులు వారి సమగ్ర యాక్షన్ ప్లాన్ తో రావాలని, ఏ ఏ అధికారి, సిబ్బంది ఇక్కడికి వస్తారు, వారి ఫోన్ నంబర్, వారికి కేటాయించే బాధ్యతల వివరాలు తమకు సమర్పించాలని తెలిపారు. జాతర సందర్భంగా ఆ అధికారి అందుబాటులో లేరనే సమాధానం రాకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. శాశ్వత పద్దతిలో ఆధునిక టాయిలెట్ లు నిర్మించాలని ఆలయ అధికారులను ఆదేశించారు. ఆలయం, ఆవరణలోని నీటి టాంక్ లను ప్రతి ఐదు రోజులకు ఒక్కసారి శుభ్రం చేయించాలని పేర్కొన్నారు. ఆలయం లోని క్యూల వద్ద, జాతర గ్రౌండ్, పార్కింగ్ స్థలాల వద్ద తాగు నీటి, టాయిలెట్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. భక్తులకు నిత్య అన్నదానం కల్పించే విషయం పరిశీలించాలని, దేవాదాయ శాఖ ఉన్నత అధికారులను సంప్రదించాలని సూచించారు. జాతర ప్రదేశాల్లో నాణ్యమైన తాగునీటిని అందుబాటులో పెట్టాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. బద్ది పోచమ్మ ఆలయానికి బోనాలతో వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరో సమావేశం నిర్వహిస్తామని, అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు. అనంతరం జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడారు. జాతరకు వచ్చే భక్తులకు స్వామి వారి దర్శనం వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, భక్తులకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని కోరారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ... మహా శివరాత్రి సందర్బంగా ట్రాఫిక్ కు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. వేములవాడ లో కావాల్సిన సైన్ బోర్డ్, టోయింగ్ వాహనం, క్రేన్ అందుబాటులో ఉంచాలని ఆలయ ఈవోకు సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా వాలంటీర్ లను తమకు అప్పగించాలని వివరించారు. హొటల్, లాడ్జ్ ల నిర్వహకులను వచ్చే సమావేశానికి రావాలని సూచించారు. ఆలయం అధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అగ్ని మాపక అధికారులు ఆలయ సిబ్బందికి అగ్ని మాపక పరికరాలు వాడే విధానంపై ముందస్తు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పి అఖిల్ మహాజన్,ఆలయ అధికారులతో కలిసి భక్తులకు సులభంగా, వేగంగా సులభ దర్శనం అయ్యేలా చూసేందుకు మూడో క్యూ లైన్ ఏర్పాటు పై ఆలయం వెలుపలి,ఆలయ బయట పరిసరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

# గోదావరిఖని శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెలను, పరిసర ప్రాంతాన్ని సందర్శించిన బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 6/అక్షరం న్యూస్:** ఈనెల 21 న ప్రారంభం కానున్న సమ్మక్క సారలమ్మ జాతరను పునస్కరించుకొని జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించడానికి బీజేపీ నాయకులు, హిందూసంఘాల ప్రతినిధులతో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండోమెంట్, మునిసిపల్ అధికారులకు టెండర్ల మీద ఉన్న ఆసక్తి జాతర ఏర్పాట్ల మీద ఉన్నట్టు ఎక్కడా కనిపించట్లేదు. అడుగడునా నిర్లక్ష్యం,అనాసక్తి కనిపిస్తుంది.మహిళలకు స్నానపు గదులు,టాయిలెట్స్ ఇంకా నిర్మాణాలు మొదలు కాలేదు.డంపింగ్ యార్డ్ పైన ఒకటే పొర మట్టిని వేయడం వల్ల చెత్త పైకి తేలుతుంది.పవిత్రంగా గోదావరి స్నానం చేసి చెత్తలో,బురదలో నుండి నడిచి వచ్చి దేవతను మొక్కల్సిన పరిస్తితి ఏర్పడింది. కొత్తగా వచ్చిన ప్రభుత్వం కనీసం వచ్చే సమ్మక్క జాతర వరకు అయినా మాటల్లో కాకుండా చేతల్లో శాశ్వత పరిష్కారం వైపు అడుగులు వేయాలి అని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తోట కుమార స్వామి,అయోధ్య రవి,కందుల పోషం,బరుపటి నారాయణ,సుమంత్ పటేల్,పైతరి రాజు,కుంబార్ అజయ్,బాలు,మహేందర్,ధర్మాజి వినయ్,సంపత్ యాదవ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు ఆధార్ , రేషన్ కార్డ్ అనుసంధానం చేయాల్సిందే..



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 6/ అక్షరం న్యూస్ :** గృహజ్యోతి పథకం అమలకు ప్రతి గృహ వినియోగదారుడు తప్పనిసరిగా విద్యుత్ మీటర్ కు ఆధార్ కార్డు రేషన్ కార్డ్ నెంబర్లను అనుసంధానం చేయించుకోవాలని రఘునాథపాలెం ఏఈ ఇందిరా తెలిపారు. గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200యూనిట్లు ఉచితంగా పొందాలంటే అనుసంధానం తప్పనిసరి అన్నారు. విద్యుత్ బిల్లు తీసే సమయంలో సిబ్బందికి ఆధార్ రేషన్ నెంబర్లను చూపి విద్యుత్ సర్వీస్ నెంబర్ కు అనుసంధానం చేయించుకోవాలని తెలిపారు. రీడింగ్ తీసిన వారి సర్వీస్ లకు ఈనెల 12 తర్వాత మళ్లీ వచ్చి వివరాలు తీసుకుంటారని ఏఈ తెలిపారు. ఈ సమయంలో వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని అన్నారు.